# 4 పాఠ్యబోధన సోపానాలు - మాదిరి పాఠం

| క్ర.సం. | సోపానం | చేయాల్సినవి | రిమార్కులు |
|---|---|---|---|
| I. | ఉపోద్ఘాతం (Introduction) | ✦ పలకరింపు<br>✦ పాఠ్యాంశానికి చెందిన అంశాలపై పిల్లల్ని ప్రశ్నించడం/ఆలోచింపజేయడం (మైండ్ మ్యాపింగ్)<br>✦ పిల్లలు చెప్పిన విషయలు/ప్రతిస్పందనలు<br>✦ పాఠ్యాంశాన్ని ప్రకటించాలి. | ✦ పిల్లలందర్ని గుడ్‌మార్నింగ్ అని పలకరించాలి.<br>✦ ఆరోజుపాఠంపై మైండ్‌మ్యాపింగ్/ప్రశ్నించడం చేసి నల్లబల్లపై రాయడం.<br>✦ పాఠంపేరు నల్లబల్లపై రాయాలి. |
| II. | పాఠ్యాంశాన్ని చదవడం, తెలియని పదాలపై చర్చించడం | ✦ పిల్లలచే పాఠ్యాంశాన్ని వ్యక్తిగతంగా చదివించడం, కీలకపదాలను గీతగీసి గుర్తించడం.<br>✦ పూర్తితరగతిలో చర్చించడం..<br>✦ ఉపాధ్యాయుడు పాఠం చదివి వినిపించాలి. | ✦ పిల్లలచే ఆరోజు పాఠ్యాంశాన్ని వ్యక్తిగతంగా చదివించాలి. కీలకపదాలకింద గీత గీయించాలి.<br>✦ కీలకపదాలను, పూర్తి తరగతిలో చర్చించాలి.<br>✦ పిల్లలు గుర్తించిన పదాలను ఒక్కొక్కరిచే చెప్పించి నల్లబల్లపై రాయాలి.<br>✦ పిల్లలు చదివిన పాఠ్యాంశాన్ని ఉపాధ్యాయుడు చదవాలి, పిల్లలు పుస్తకాలలో చూడాలి. |
| III. | భావనల అవగాహన - చర్చ | ✦ మాట్లాడించడం<br>✦ ప్రశ్నింప చేయడం. | ✦ చదివిన, విన్న పాఠం గురించి మాట్లాడించాలి.<br>✦ చదివిన, విన్న పాఠం గురించి మరింత తెలుసుకొనుటకు పిల్లలు ప్రశ్నలు అడగాలి. |

© SCERT not to be republished

| క్ర.సం. | సోపానం | చేయాల్సినవి | రిమార్కులు |
|---|---|---|---|
| III. | భావనల అవగాహన – చర్చ | ✦ కృత్యాల ద్వార భావనలపట్ల అవగాహన పొందడం, నైపుణ్యాల ప్రదర్శన<br>✦ కీలకపదాలను చదవడం అర్థంకాని అంశాలపట్ల అవగాహన పొందడం. | ✦ ఆరోజు పాఠ్యాంశ భావనల అవగాహన కొరకు కృత్యాలు నిర్వహించాలి అందరు పాల్గొనేలా చూడాలి.<br>✦ ఎంచుకున్న కృత్యాలన్ని పూర్తిచేయాలి.<br>✦ సామగ్రి అందుబాటులో ఉంచాలి.<br>✦ నైపుణ్యాలను అభ్యాసం చేయించాలి.<br>✦ పిల్లలను ఒక్కొక్కరిగా కీలకపదాల గురించి అడగాలి. |
| IV | ఇంటిపని | ✦ తరగతిలో చర్చించే అంశాలపై తరగతిగదిలో గాని, సమయంలేకపోతే ఇంటిపనిగా ఇచ్చుట. | ✦ చెప్పలేనివారికి అదనపుకృత్యాల ద్వార బోధన చేయాలి.<br>✦ పీరియడ్‌లో చర్చించిన అంశాలపై తరగతిగదిలోగాని, ఇంటిపనిగాగాని ఇవ్వాలి. |
| V. | అభ్యాసాల నిర్వహణ | ✦ 'మనం ఎంతవరకు నేర్చుకున్నాం?' అభ్యాస కృత్యాలు చేయించడం | ✦ పాఠం చివర గల అభ్యాసాలు పిల్లలచే చేయించాలి. ఇంటిపనిగా గాని/ ఉపాధ్యాయుని పర్యవేక్షణలో గాని చేయించాలి.<br>✦ అభ్యాసాలలో పిల్లలు చేయలేని వాటిని ఉపాధ్యాయుడు సూచనలు ఇస్తూ చేయించాలి.<br>✦ నల్లబల్లపై రాయాలి. |
| VI. | స్వీయ మూల్యాంకనం | ✦ 'నేనివి చేయగలనా?' | ✦ నేనివి చేయగలనా ప్రశ్నలు పూర్తితరగతి కృత్యంగా అడిగి చేతులెత్తించాలి.<br>✦ ఎంతమంది చేతులెత్తారో చూడాలి.<br>✦ 80 శాతం పిల్లలు ఎత్తితేనె కొత్తపాఠం ప్రారంభించాలి. |

© SCERT not to be republished

| క్ర. సం. | పాఠం పేరు | పరిసరాల విజ్ఞానం - 4వ తరగతి బోధనా ప్రణాళిక (పీరియడ్ వారిగా) | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | పీరియడ్‌ల సంఖ్య | 1వ పీరియడ్ | 2వ పీరియడ్ | 3వ పీరియడ్ | 4వ పీరియడ్ | 5వ పీరియడ్ | 6వ పీరియడ్ | 7వ పీరియడ్ | 8వ పీరియడ్ | 9వ పీరియడ్ |
| 1 | కుటుంబవ్యవస్థ - మార్పులు | 12 | ఉపోద్ఘాతం, 1.1కుటుంబవ్యవస్థలో కొత్తసభ్యుల చేరిక | 1.2 పెండ్లి - కుటంబంలో వచ్చే మార్పులు | 1.3 కొత్త ప్రదేశాలకు వెళ్ళడం | 1.4 కుటుంబాలు నాడు - నేడు | 1.5కుటుంబ జీవనం గృహోపకరణాల వినియోగం | కీలక పదాలు | విషయావగాహన | ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు | సమాచారనైపుణ్యాలు ప్రాజెక్టులు |
| 2 | ఆటలు - నియమాలు | 10 | ఉపోద్ఘాతం, చిత్రం పరిశీలింప చేయడం ఆటలు నియమాలు | ఇతర ఆటల నియమాలు | నియమాలు ఎందుకు? | ఆటలు ఎవరైనా ఆడవచ్చా? | ఆటలలో గెలుపు ఓటములు ఆటలు ఆడడం పిల్లల హక్కు | ఆటలు ఫలితాలు కీలక పదాలు | విషయావగాహన ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు సమాచారనైపుణ్యాలు ప్రాజెక్టులు | పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, ప్రశంస-విలువలు జీవవైవిధ్యం |
| 3 | రకరకాల జంతువులు | 12 | ఉపోద్ఘాతం, ఏజంతువు చెవులు దేనికున్నాయి | చెవులు బయటకు కన్పించే మరియు కన్పించని జంతువులు | ఏ చర్మం దేనిది? | చర్మం చెవుల ఆధారంగా వర్గీకరించడం | జంతువులు ఉపయోగాలు | స్వంతంగా పక్షి నమూనా తయారు చేయడం | కీలక పదాలు | విషయావగాహన | ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం |
| 4 | జంతువుల జీవన విధానం - జీవన వైవిధ్యం | 15 | ఉపోద్ఘాతం, జంతువులు జీవన విధానం | | పక్షుల గూళ్ళు | | కీటకాలు సామూహిక జీవనం | | పక్షులు-జంతువులపట్ల కరుణ(సేవ) | జీవ వైవిధ్యం | |
| 5 | మన చుట్టూ ఉండే మొక్కలు | 16 | ఉపోద్ఘాతం, తీగలు - పొదలు, వృక్షాలు | మొక్కల భాగాలు | వేర్లు | కాండం | ఆకులు, పూవులు, కాయలు | పూలు జీవనవిధానం | పూలు నుండి కాయల వరకు | పండ్లు విత్తనాలు/ విత్తనాలన్నీ ఒకేలా వుంటాయి | విత్తనాలుమొలకెత్తడం / అన్నివిత్తనాలు మొలకెత్తుతాయి విత్తన వ్యాప్తి |

© SCERT not to be republished

| క్ర. సం. | పాఠం పేరు | పరిసరాల విజ్ఞానం - 4వ తరగతి బోధనా ప్రణాళిక (పీరియడ్ వారిగా) | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | పీరియడ్‌ల సంఖ్య | 10వ పీరియడ్ | 11వ పీరియడ్ | 12వ పీరియడ్ | 13వ పీరియడ్ | 14వ పీరియడ్ | 15వ పీరియడ్ | 16వ పీరియడ్ | 17వ పీరియడ్ | 18వ పీరియడ్ |
| 1 | కుటుంబవ్యవస్థ - మార్పులు | | పటనైపుణ్యాలు, బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం | ప్రశంస విలువలు జీవవైవిధ్యం | నేనివి చేయగలనా? | | | | | | |
| 2 | ఆటలు - నియమాలు | | నేనివి చేయగలనా? | | | | | | | | |
| 3 | రకరకాల జంతువులు | | ప్రయోగాలు క్షేత్రపరిశీలన | పటనైపుణ్యాలు, బొమ్మలు గీయడం, ప్రశంస, విలువలు జీవవైవిధ్యం | నేనివి చేయగలనా? | | | | | | |
| 4 | జంతువుల జీవన విధానం - జీవన వైవిధ్యం | | అంతరిస్తున్న సంపద | కీలక పదాలు | విషయావగాహన & ప్రశ్నించడం పరికల్పన చేయడం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు / సమాచార నైపుణ్యాలు ప్రాజెక్టుపనులు | పటనైపుణ్యాలు, బొమ్మలు గీయడం, నమూనాలు తయారుచేయడం, ప్రశంస, విలువలు జీవవైవిధ్యం | నేనివి చేయగలనా? | | | |
| 5 | మన చుట్టూ ఉండే మొక్కలు | | నర్సరీలు | కీలక పదాలు | విషయావగాహన ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు | సమాచార నైపుణ్యాలు ప్రాజెక్టులు | పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, ప్రశంస-విలువలు జీవవైవిధ్యం | నేనివి చేయగలనా? | | |

© SCERT not to be republished

| క్ర. సం. | పాఠం పేరు | పరిసరాల విజ్ఞానం - 4వ తరగతి బోధనా ప్రణాళిక (పీరియడ్ వారిగా) | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | పీరియడ్‌ల సంఖ్య | 1వ పీరియడ్ | 2వ పీరియడ్ | 3వ పీరియడ్ | 4వ పీరియడ్ | 5వ పీరియడ్ | 6వ పీరియడ్ | 7వ పీరియడ్ | 8వ పీరియడ్ | 9వ పీరియడ్ |
| 6 | దారి తెలుసుకుందామా! | 14 | ఉపోద్ఘాతం, దిక్కులను గుర్తించగలరా? | దిక్కులు మూలలు | పటం తయారీ తరగతి గది కొలతలు | గ్రామం | మండలం | జిల్లా | మన రాష్ట్రం | కీలక పదాలు | విషయావగాహన ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం |
| 7 | ప్రభుత్వ సంస్థలు | 18 | ఉపోద్ఘాతం ప్రభుత్వ సంస్థలు గ్రామపంచాయితీ | | | ప్రభుత్వ సంస్థలు మండల కేంద్రము | | | | ప్రభుత్వ సంస్థలు - జిల్లా కేంద్రం - కలెక్టర్ కార్యాలయం | ప్రభుత్వ సంస్థలు - ప్రభుత్వ ఆస్తి |
| 8 | ఇళ్ళు - నిర్మాణం పారిశుధ్యం | 17 | ఉపోద్ఘాతం, చిత్రం పరిశీలింప జేయుడు - ఇల్లు నాడు-నేడు | మట్టిమిద్దెలు | ఇంటి నిర్మాణం ఎలా జరుగుతుందో తెలుసుకుందాం | ఇటుకలను తయారుచేసే విధానం | ఇంటి నిర్మాణం ఇతర సామగ్రి | అపార్ట్‌మెంటు నిర్మాణం | ఇండ్లు వివిధ ప్రాంతాలు - | ఇండ్ల సమస్యలు | ఆరుబయట మలవిసర్జన, సంపూర్ణపారిశు-ధ్యం, పారిశుద్ధ అవసరం |
| 9 | మా ఊరు మా చెరువు | 15 | ఉపోద్ఘాతం | నాగుల చెరువు చరిత్ర | చెరువు నిర్మాణం | రాష్ట్రంలోని పెద్ద చెరువులు | | చెరువుతో రైతు అనుబంధం | చెరువు ప్రయోజనాలు | చెరువు కాలుష్యం | చెరువులు మనం - చెరువులు నిర్వహణ |
| 10 | మన ఆహారం మన ఆరోగ్యం | 15 | ఉపోద్ఘాతం వన భోజనాలు | మధ్యాహ్న భోజనం | ఆరోగ్యపు అలవాట్లు | | ఆహారపదార్థాలు నిల్వ ఉంచటం జనతా ఫ్రిజ్ తయారు చేయడం | ఆహారం వృథాచేయడం | ఇళ్ళలో ఆహారపదార్థాల వృథా | కీలక పదాలు | విషయావగాహన |

© SCERT not to be republished

| క్ర. సం. | పాఠం పేరు | పరిసరాల విజ్ఞానం - 4వ తరగతి బోధనా ప్రణాళిక (పీరియడ్ వారిగా) | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | పీరియడ్ల సంఖ్య | 10వ పీరియడ్ | 11వ పీరియడ్ | 12వ పీరియడ్ | 13వ పీరియడ్ | 14వ పీరియడ్ | 15వ పీరియడ్ | 16వ పీరియడ్ | 17వ పీరియడ్ | 18వ పీరియడ్ |
| 6 | దారి తెలుసుకుందామా | | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు | సమాచారనైపుణ్యాలు ప్రాజెక్టులు | పట నైపుణ్యాలు | బొమ్మలుగీయడం, ప్రశంస-విలువలు జీవవైవిధ్యం | నేనివి చేయగలనా? | | | | |
| 7 | ప్రభుత్వ సంస్థలు | | సమాచార హక్కు | | కీలక పదాలు | విషయావగాహన ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు | సమాచార నైపుణ్యాలు ప్రాజెక్టులు | పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, | ప్రశంస-విలువలు జీవవైవిధ్యం | నేనివి చేయగలనా? |
| 8 | ఇళ్ళు - నిర్మాణం పారిశుధ్యం | | ఇంట్లో చెత్త, మంచి ఇల్లు ఎలా ఉండాలి? | కీలక పదాలు | విషయావగాహన ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు | సమాచార నైపుణ్యాలు ప్రాజెక్టులు | పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం | ప్రశంస-విలువలు జీవవైవిధ్యంపట్ల సృహకల్పించడం | నేనివి చేయగలనా? | |
| 9 | మా ఊరు మా చెరువు | | కీలక పదాలు | విషయావగాహన ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు | సమాచార నైపుణ్యాలు ప్రాజెక్టులు | పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, ప్రశంస విలువలు | నేనివి చేయగలనా? | | | |
| 10 | మన ఆహారం మన ఆరోగ్యం | | ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు | సమాచాం నైపుణ్యాలు ప్రాజెక్టులు | పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం | ప్రశంస-విలువలు జీవవైవిధ్యం | నేనివి చేయగలనా? | | | |

© SCERT not to be republished

| క్ర. సం. | పాఠం పేరు | పరిసరాల విజ్ఞానం - 4వ తరగతి బోధనా ప్రణాళిక (పీరియడ్ వారిగా) | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | పీరియడ్‌ల సంఖ్య | 1వ పీరియడ్ | 2వ పీరియడ్ | 3వ పీరియడ్ | 4వ పీరియడ్ | 5వ పీరియడ్ | 6వ పీరియడ్ | 7వ పీరియడ్ | 8వ పీరియడ్ | 9వ పీరియడ్ |
| 11 | ఊరు నుండి ఢిల్లీకి | 12 | ఉపోద్ఘాతం, బస్సుల ప్రయాణం | చిల్లర సమస్య | ట్రాఫిక్ సిగ్నల్స్ | రైలులో ప్రయాణం రకరకాల వస్తువులు - భాషలు | రైలులో భోజనం | రైలులో పరిశుభ్రత, రైలు సిగ్నల్ | కీలక పదాలు | విషయావగాహన ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు |
| 12 | భారతదేశ చరిత్ర | 12 | ఉపోద్ఘాతం ప్రాచీన చరిత్ర | భారతదేశ చరిత్ర | భారతదేశ చరిత్రను తెలిపే కొన్ని కట్టడాలు | | భారతదేశ చరిత్రలో కొందరు ప్రముఖులు | | కీలక పదాలు | విషయావగాహన ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు |

| క్ర. సం. | పాఠం పేరు | పీరియడ్‌ల సంఖ్య | 10వ పీరియడ్ | 11వ పీరియడ్ | 12వ పీరియడ్ | 13వ పీరియడ్ | 14వ పీరియడ్ | 15వ పీరియడ్ | 16వ పీరియడ్ | 17వ పీరియడ్ | 18వ పీరియడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 11 | ఊరు నుండి ఢిల్లీకి | | సమాచార నైపుణ్యాలు ప్రాజెక్టులు | ప్రశంస-విలువలు జీవవైవిధ్యంపట్ల సృహకల్పించడం | నేనివి చేయగలనా? | | | | | | |
| 12 | భారతదేశ చరిత్ర | | సమాచార నైపుణ్యాలు ప్రాజెక్టులు | ప్రశంస-విలువలు జీవవైవిధ్యంపట్ల సృహకల్పించడం | నేనివి చేయగలనా? | | | | | | |

© SCERT not to be republished

| క్ర. సం. | పాఠం పేరు | పరిసరాల విజ్ఞానం - 5వ తరగతి బోధనా ప్రణాళిక (పీరియడ్ వారిగా) | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | పీరియడ్‌ల సంఖ్య | 1వ పీరియడ్ | 2వ పీరియడ్ | 3వ పీరియడ్ | 4వ పీరియడ్ | 5వ పీరియడ్ | 6వ పీరియడ్ | 7వ పీరియడ్ | 8వ పీరియడ్ | 9వ పీరియడ్ |
| 1 | జంతువులు - మన జీవనాధారం | 15 | చిత్రం పరిశీలింప జేయడం మన అవసరాలు జంతువులను మచ్చిక చేసుకోవడం | గొర్రెలే నా ఆస్తి | | గొర్రెల పెంపకం | రైతు మిత్రులు | జంతువుల వలన కలిగే ఇతర ప్రయోజనాలు | జంతువుల అవసరాలు, బాధలు | మనకు గర్వకారణం తగ్గుతున్న జంతుజనాభా | జీవ వైవిధ్యం |
| 2 | వ్యవసాయం - పంటలు | 11 | ఉపోద్ఘాతం, చిత్రం పరిశీలింపజేయడం, చర్చించడం | వ్యవసాయ పనిముట్లు | విత్తనాలు | సుస్థిర వ్యవసాయం | మహిళా రైతులు విజయగాథ | పురుగు మందులు | పంటలు రకాలు రాష్ట్రంలో పంటలు పండే ప్రాంతాలు | కీలక పదాలు విషయావగాహన ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు సమాచారనైపుణ్యాలు ప్రాజెక్టులు |
| 3 | మనం చెట్లను పెంచుదాం | 10 | ఉపోద్ఘాతంచిత్రం పరిశీలింపజేయడం, చర్చించడం,మొక్కలు పెరుగుటకు కాంతి అవసరమా? | మొక్కలు పెరుగదానికి సారవంతమైన నేల అవసరమా? మొక్కలు పెరగదానికి నీరు అవసరమా | మొక్కల పెంపకం | | కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ | పెరట్లో కూరగాయలు | కీలక పదాలు పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, ప్రశంస-విలువలు జీవవైవిధ్యం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు సమాచారనైపుణ్యాలు ప్రాజెక్టులు | పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, ప్రశంస విలువలు |
| 4 | పౌష్టికాహారం | 8 | రకరకాల ఆహారపదార్థాలు | శక్తినిచ్చే ఆహార పదార్థాలు,పెరుగుదలకు ఉపయోగ పడేఆహారపదార్థాలు ఆరోగ్యాన్నిచ్చే ఆహారపదార్థాలు | ఆహారం ప్రాముఖ్యత | జంక్‌ఫుడ్స్ తిందామా? | కీలక పదాలు పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, ప్రశంస-విలువలు జీవవైవిధ్యం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు సమాచారనైపుణ్యాలు ప్రాజెక్టులు | పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, ప్రశంస విలువలు | నేనివి చేయగలనా? | |
| 5 | మన శరీర భాగాలు | 11 | మన శరీరం, భాగాలు | జ్ఞానేంద్రియాలు కళ్ళు | చెవులు ముక్కు | | నాలుక దంతాలు | | చర్మం | కీలక పదాలు విషయావగాహన ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు సమాచారనైపుణ్యాలు ప్రాజెక్టులు |

© SCERT not to be republished

| క్ర. సం. | పాఠం పేరు | పరిసరాల విజ్ఞానం - 5వ తరగతి<br>బోధనా ప్రణాళిక (పీరియడ్ వారిగా) | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | పీరియడ్‌ల సంఖ్య | 10వ పీరియడ్ | 11వ పీరియడ్ | 12వ పీరియడ్ | 13వ పీరియడ్ | 14వ పీరియడ్ | 15వ పీరియడ్ | 16వ పీరియడ్ | 17వ పీరియడ్ | 18వ పీరియడ్ |
| 1 | జంతువులు - మన జీవనాధారం | | కీలక పదాలు | విషయావగాహన ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు | సమాచార నైపుణ్యాలు ప్రాజెక్టులు | పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, ప్రశంస-విలువలు జీవవైవిధ్యం | నేనివి చేయగలనా? | | | |
| 2 | వ్యవసాయం - పంటలు | | పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, ప్రశంస-విలువలు జీవవైవిధ్యం | నేనివి చేయగలనా? | | | | | | | |
| 3 | మనం చెట్లను పెంచుదాం | | నేనివి చేయగలనా? | | | | | | | | |
| 4 | పౌష్టికాహారం | | | | | | | | | | |
| 5 | మన శరీర భాగాలు | | పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, ప్రశంస విలువలు | నేనివి చేయగలనా? | | | | | | | |

© SCERT not to be republished

## పరిసరాల విజ్ఞానం – 5వ తరగతి

### బోధనా ప్రణాళిక (పీరియడ్ వారిగా)

| క్ర. సం. | పాఠం పేరు | పీరియడ్‌ల సంఖ్య | 1వ పీరియడ్ | 2వ పీరియడ్ | 3వ పీరియడ్ | 4వ పీరియడ్ | 5వ పీరియడ్ | 6వ పీరియడ్ | 7వ పీరియడ్ | 8వ పీరియడ్ | 9వ పీరియడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 6 | మన శరీరంలోని వ్యవస్థలు | 12 | ఉపోద్ఘాతం, శ్వాస వ్యవస్థ, ఊపిరితిత్తులు | రక్త ప్రసరణ వ్యవస్థ గుండె | అస్థిపంజర వ్యవస్థ | జీర్ణ వ్యవస్థ | | విసర్జన వ్యవస్థ | నాడీ వ్యవస్థ | కీలక పదాలు విషయావగాహన ప్రశ్నించడం – పరికల్పనలు చేయడం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు సమాచారనైపుణ్యాలు ప్రాజెక్టులు |
| 7 | అడవులు – గిరిజనులు | 9 | ఉపోద్ఘాతం, చిత్రం పరిశీలన గిరిజనుల జీవన విధానం | నాగోభా జాతర చెంచుల జీవన విధానం | బోండా జాతి గిరిజనులు జీవన విధానం | అడవులు తరగిపోవడం | కీలక పదాలు విషయావగాహన ప్రశ్నించడం – పరికల్పనలు చేయడం | | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు సమాచారనైపుణ్యాలు ప్రాజెక్టులు | పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, ప్రశంస-విలువలు జీవవైవిధ్యంపట్ల స్పృహాకల్గించడం | నేనివి చేయగలనా? |
| 8 | నది – జీవన విధానం | 10 | చిత్రం పరిశీలింపజేయడం, గోదావరినది | మత్స్యకారులు నదీ రవాణా | | ఆనకట్టలు పంటలు నదులు నాగరికతలు | | పరిశ్రమలు కాలుష్యం, కరువు–వరదలు | కీలక పదాలు విషయావగాహన ప్రశ్నించడం – పరికల్పనలు చేయడం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు సమాచారనైపుణ్యాలు ప్రాజెక్టులు | పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, నమూనాలు తయారు చేయడం ద్వారాభావ ప్రసారం |
| 9 | వాతావరణం – గాలి | 15 | వీచే గాలి వాతావరణం | కాలాలు | | వాతావరణం పొరలు | గాలితో ఆటలు | గాలితో పనిచేసే వాయిద్యాలు | గాలి ఒత్తిడి | పారిబూట్ గాలి శక్తి గాలి మర | గాలి ఎందుకు గాలి కాలుష్యం |
| 10 | సూర్యుడు – గ్రహాలు | 8 | చిత్రాన్ని పరిశీలింపచేయడం సౌర కుటుంబం | సూర్యుడు నవగ్రహాలు | పగలు – రాత్రి | భూమి చంద్రుడు చంద్రకళలు | కీలక పదాలు విషయావగాహన | ప్రశ్నించడం పరికల్పనలు చేయడం ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు సమాచారనైపుణ్యాలు ప్రాజెక్టులు | పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, ప్రశంస-విలువలు జీవవైవిధ్యంపట్ల స్పృహాకల్గించడం | నేనివి చేయగలనా? | |

© SCERT not to be republished

| క్ర. సం. | పాఠం పేరు | పరిసరాల విజ్ఞానం - 5వ తరగతి | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | బోధనా ప్రణాళిక (పీరియడ్ వారిగా) | | | | | | | | | |
| | | పీరియడ్‌ల సంఖ్య | 10వ పీరియడ్ | 11వ పీరియడ్ | 12వ పీరియడ్ | 13వ పీరియడ్ | 14వ పీరియడ్ | 15వ పీరియడ్ | 16వ పీరియడ్ | 17వ పీరియడ్ | 18వ పీరియడ్ |
| 6 | మన శరీరంలోని వ్యవస్థలు | | పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం | ప్రశంస విలువలు జీవవైవిధ్యం పట్ల స్పృహ కల్గియుండడం. | నేనివి చేయగలనా? | | | | | | |
| 7 | అడవులు - గిరిజనులు | | | | | | | | | | |
| 8 | నది - జీవన విధానం | | నేనివి చేయగలనా? | | | | | | | | |
| 9 | వాతావరణం - గాలి | | కీలక పదాలు విషయావగాహన ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు | సమాచారనైపుణ్యాలు ప్రాజెక్టులు | పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, నమూనాలు తయారు చేయడం ద్వారాభావ ప్రసారం | ప్రశంస-విలువలు జీవవైవిధ్యంపట్ల స్పృహకల్గించడం | నేనివి చేయగలనా? | | | |
| 10 | సూర్యుడు - గ్రహాలు | | | | | | | | | | |

| క్ర. సం. | పాఠం పేరు | పరిసరాల విజ్ఞానం – 5వ తరగతి | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | బోధనా ప్రణాళిక (పీరియడ్ వారిగా) | | | | | | | | | |
| | | పీరియడ్‌ల సంఖ్య | 1వ పీరియడ్ | 2వ పీరియడ్ | 3వ పీరియడ్ | 4వ పీరియడ్ | 5వ పీరియడ్ | 6వ పీరియడ్ | 7వ పీరియడ్ | 8వ పీరియడ్ | 9వ పీరియడ్ |
| 11 | భద్రతా చర్యలు | 15 | చిత్ర పరిశీలన భద్రత ఎప్పుడు అవసరం? | | ప్రమాదాలు -నివారణలు ఎలాంటి భద్రతా చర్యలు అవసరం | నీటి ప్రమాదాలు | భూకంపం | వరదలు | ప్రథమచికిత్స | | |
| 12 | చారిత్రక కట్టడాలు – చంద్రగిరి కోట | 11 | చిత్ర పరిశీలన చంద్రగిరి కోట | చంద్రగిరి కోట ముఖద్వారాలు | రాజమహల్ రాణిమహల్ | భవన నిర్మాణ నైపుణ్యాలు | కోటగోడలు | గొప్పవారసత్వ సంపద, సంస్కృతి దేవాలయాలు కోటలను రక్షించుకుందాము | | కీలక పదాలు విషయావగాహన ప్రశ్నించడం – పరికల్పనలు చేయడం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు సమాచారనైపుణ్యాలు ప్రాజెక్టులు |
| 13 | శక్తి | 11 | చిత్ర పరిశోధన వీటికి ఏం అవసరం | శక్తి వనరులు | సౌరశక్తి | పవన శక్తి | 6నీటి శక్తి | భవిష్యత్‌లో శక్తివనరులు శక్తుల సంరక్షణ | | కీలక పదాలు విషయావగాహన ప్రశ్నించడం – పరికల్పనలు చేయడం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు సమాచారనైపుణ్యాలు ప్రాజెక్టులు |
| 14 | మన దేశం – ప్రపంచం | 7 | చిత్ర పరిశీలన భారతదేశం భారతదేశం – నైసర్గిక మండలాలు | ఖండాలు మహాసముద్రాలు | జలభాగం | కీలక పదాలు విషయావగాహన ప్రశ్నించడం – పరికల్పనలు చేయడం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు సమాచారనైపుణ్యాలు ప్రాజెక్టులు | పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, నమూనాలు తయారు చేయడం ద్వారాభావ ప్రసారం | నేనివి చేయగలనా? | | |
| 15 | మన రాజ్యాంగం | 15 | మన రాజ్యాంగం | | భారత రాజ్యాంగ ప్రవేశిక | ప్రవేశికలోని పదాలు -వాటి భావనలు | | | | | |

© SCERT not to be republished

| క్ర. సం. | పాఠం పేరు | పరిసరాల విజ్ఞానం - 5వ తరగతి<br>బోధనా ప్రణాళిక (పీరియడ్ వారిగా) | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | పీరియడ్‌ల సంఖ్య | 10వ పీరియడ్ | 11వ పీరియడ్ | 12వ పీరియడ్ | 13వ పీరియడ్ | 14వ పీరియడ్ | 15వ పీరియడ్ | 16వ పీరియడ్ | 17వ పీరియడ్ | 18వ పీరియడ్ |
| 11 | భద్రతా చర్యలు | | ప్రతమచికిత్స | ఎవరు సహాయం చేస్తారు | కీలక పదాలు విషయావగాహన ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు సమాచార నైపుణ్యాలు ప్రాజెక్టులు | పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, ప్రశంస-విలువలు జీవవైవిధ్యంపట్ల స్పృహకల్గించడం | నేనివి చేయగలనా? | | | |
| 12 | చారిత్రక కట్టడాలు - చంద్రగిరి కోట | | పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, నమూనాలు తయారు చేయడం ద్వారాభావ ప్రసారం ప్రశంస-విలువలు | నేనివి చేయగలనా? | | | | | | | |
| 13 | శక్తి | | పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, నమూనాలు తయారు చేయడం ద్వారాభావ ప్రసారం | నేనివి చేయగలనా? | | | | | | | |
| 14 | మన దేశం - ప్రపంచం | | | | | | | | | | |
| 15 | మన రాజ్యాంగం | | ప్రవేశికలోని పదాలు -వాటి భావనలు | హక్కులు, బాధ్యతలు | కీలక పదాలు విషయావగాహన ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు సమాచారనైపుణ్యాలు ప్రాజెక్టులు | పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, నమూనాలు తయారు చేయడం ద్వారాభావ ప్రసారం ప్రశంస-విలువలు జీవవైవిధ్యంపట్ల స్పృహకల్గించడం | నేనివి చేయగలనా? | | | |

© SCERT not to be republished

| క్ర. సం. | పాఠం పేరు | పరిసరాల విజ్ఞానం - 5వ తరగతి బోధనా ప్రణాళిక (పీరియడ్ వారిగా) | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | పీరియడ్‌ల సంఖ్య | 1వ పీరియడ్ | 2వ పీరియడ్ | 3వ పీరియడ్ | 4వ పీరియడ్ | 5వ పీరియడ్ | 6వ పీరియడ్ | 7వ పీరియడ్ | 8వ పీరియడ్ | 9వ పీరియడ్ |
| 16 | బాలల హక్కులు | 10 | ఉపోద్ఘాతం | బాలల హక్కులు | | ఇంట్లో ఏం జరగాలి? పాఠశాలలో ఏం జరగాలి? సమాజంలో ఏం జరగాలి? | బాలల పార్లమెంట్ హక్కుల పరిరక్షణ సహకారం | | కీలక పదాలు విషయావగాహన ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం | ప్రయోగాలు క్షేత్రపరిశీలనలు సమాచార నైపుణ్యాలు ప్రాజెక్టులు | పటనైపుణ్యాలు, బొమ్మలుగీయడం, నమూనాలు తయారు చేయడం ద్వారాభావ ప్రసారం ప్రశంస-విలువలు జీవవైవిధ్యంపట్ల స్పృహఃకల్గించడం |

| క్ర. సం. | | | 10వ పీరియడ్ | 11వ పీరియడ్ | 12వ పీరియడ్ | 13వ పీరియడ్ | 14వ పీరియడ్ | 15వ పీరియడ్ | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 16 | బాలల హక్కులు | | నేనివి చేయగలనా? | | | | | | | | |

© SCERT not to be republished

# పాఠ్యబోధన - సోపానాలు - మాదిరి పాఠం

## పరిసరాల విజ్ఞానం - ప్రస్తుతబోధన

ప్రస్తుతం తరగతిగదిలో పరిసరాల విజ్ఞానం ఏవిధంగా బోధిస్తున్నారో చూస్తున్నాం కదా! పిల్లలు, ఉపాధ్యాయుడు పుస్తకం తెరచి చదివి వివరించడం, పేరాపేరా చదివి వివరించడం. ఎలాంటి ప్రయోగాలు నిర్వహించకపోవడం, సమాచారసేకరణ, ప్రాజెక్ట్‌పనులకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం పిల్లల్లో నేర్చుకునే ఆసక్తిని పెంపొందించలేకపోతున్నాయి.

ఉదా॥ పాఠ్యపుస్తకంలో పిల్లి, కుక్క గురించి పాఠం చెప్పాల్సివస్తే పుస్తకంలోని బొమ్మలను చూపించి చెబుతున్నాం కాని పిల్లల అనుభవాల గురించి మాట్లాడించడం లేదు - ఆలోచించండి....... తరగతిగదుల్లో సమాచారం ఇవ్వబడుతుందికాని ఎలాంటి జ్ఞాననిర్మాణం జరగడంలేదు. అందుకే బోధన ఒక క్రమపద్ధతిలో (సోపానాల వారిగా) ఉంటే విద్యార్థి, ఉపాధ్యాయుడు బోధనాభ్యసనలో పాల్గొంటారు. కృత్యాలు నిర్వహించగలుగుతారు. పటాలు, ప్రయోగాలు, ప్రాజెక్టు, సమాచారసేకరణ పనులు చేయడం ద్వారా జ్ఞాన నిర్మాణం జరుగుతుంది.

**ఆలోచించండి .....**

- సోపానాల ప్రకారం ఎందుకు బోధించాలి?
- సోపానాల ప్రకారం బోధిస్తే కలిగే ప్రయోజనాలు ఏమిటి?
  - పిల్లలందరు ఉత్సాహంగా ఉంటారు.
  - ఆలోచించడానికి అవకాశం కలుగుతుంది.
  - ప్రతిచర్యలలో పాల్గొంటారు. వారు అనుభవాలను పంచుకొంటారు.
  - విషయాన్ని అర్థంచేసుకొనుటకు ప్రయత్నిస్తారు.
  - నేర్చుకున్న అంశాలను అవసరాలకనుగునంగా ఉపయోగిస్తారు.
  - బట్టీవిదానానికి దూరం అవుతారు. సొంతంగా రాయడం, మాట్లాడడం చేస్తారు.
  - ప్రశ్నించేతత్వం పెంపొంది తద్వారా జ్ఞాన నిర్మాణం జరుగుతుంది.
  - అభ్యసన/బోధనపాఠ్యపుస్తకానికి మాత్రమే పరిమితం కాకుండా ఉంటుంది.
  - పాఠ్యాంశంలో గల అన్ని భావనల పట్ల అవగాహన పొందుతారు.
  - అర్థంకాని అంశాలపట్ల ప్రత్యామ్నాయ బోధన, వెనకబడిన పిల్లల అదనపుకృత్యాలు నిర్వహించబడతాయి.
  - అభ్యాసకృత్యాలు చేయడం ద్వారా సామర్థ్యాలు సాధించుటకు అవకాశం కల్గుతుంది.
  - స్వీయమూల్యాంకనం జరుగుతుంది.

© SCERT not to be republished

# పాఠ్యప్రణాళిక - 4వ తరగతి

## రకరకాల జంతువులు

**లక్ష్యాలు :**

### I. సాధించాల్సిన సామర్థ్యాలు

1. మనచుట్టు ఉండే జంతువుల గురించి వివరిస్తారు.
2. జంతువుల మధ్య తేడాలను చెప్పగలుగుతారు.
3. గుడ్లుపెట్టే జంతువులు, పిల్లల్నికనే జంతువుల గురించి చెప్పగలుగుతారు.
4. జంతువుల ఉపయోగాలు చెబుతారు.
5. జంతువుల నుండి లభించే ఆహారపదార్థాలు చెప్పగలుగుతారు.

### II. ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం

1. జంతువులు మనకు ఎలా ఉపయోగపడతాయో తెలుసుకోవడానికి ప్రశ్నిస్తారు.
2. ఏ జంతువు నుండి ఏ ఆహారపదార్థం లభిస్తుందో తెలుసుకోవడానికి ప్రశ్నిస్తారు.
3. మీకు తెలుసా అనే అంశాలపై ప్రశ్నిస్తారు?
4. గుడ్లుపెట్టే జంతువులేవో పరికల్పన చేస్తారు.

### III. ప్రయోగాలు - క్షేత్రపరిశీలనలు :-

1. పిల్లలుకనే జంతువులు, గుడ్లుపెట్టే జంతువులు తమ పిల్లలను ఎలా సంరక్షిస్తాయో పరిశీలించి చెప్పగలుగుతారు.
2. చెవులు కనిపించి, వెంట్రుకలు గల జంతువులు పిల్లలు ఇస్తాయని, చెవులు బయటకు కనిపించక, ఈకలు (వెంట్రుకలు లేని) గలవి గుడ్లు పెడుతాయని పరిశీలించగలుగుతారు.

### IV. సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టులు :

1. వివిధ రకాల జంతువుల గురించి సమాచారాన్ని సేకరించ గలుగుతారు, వివరించగలుగుతారు.
2. గుడ్లు పెట్టేవి, పిల్లలను కనే వాటి వివరాలు సేకరించి, విశ్లేషించగలుగుతారు.
3. పనులలో ఉపయోగపడే జంతువులు, ఆహారపదార్థాలు ఇచ్చే జంతువుల గురించి సమాచారాన్ని సేకరించ గలుగుతారు.

### V. పటనైపుణ్యాలు, బొమ్మలు గీయడం, నమూనాలు తయారుచేయడం ద్వార భావ ప్రసారం

1. వివిధ రకాల జంతువుల బొమ్మలు గీయగల్గుతారు. రంగులువేయగలుగుతారు.
2. మట్టితో జంతువుల బొమ్మల నమూనాలు తయారు చేయగల్గుతారు
3. జంతువుల భాగాల బొమ్మలు గీయగలుగుతారు.

© SCERT not to be republished

## VI. ప్రశంస, విలువలు, జీవవైవిధ్యంపట్ల స్పృహ కల్గి ఉండడం

1. జంతువులు మనకు ఎలా ఉపయోగపడుతున్నాయో గుర్తించి, వాటిపట్ల ప్రేమను కనబరుస్తారు.
2. గాయపడిన జంతువును చూసినపుడు సహాయం చేస్తాడు.
3. తనచుట్టూ గల జంతువులకు ఎలాంటి సహాయం చేయాలో తెలుసుకుని పాటిస్తారు.


## పీరియడ్ - 1

## I. ఉపోద్ఘాతం :

### 1. పలకరింపు - గుడ్‌మార్నింగ్

నిన్నటివరకు మనం ఆటలు - నియమాలు గురించి తెలుసుకున్నాం కదా! ఈ రోజు కొత్తపాఠాన్ని తెలుసుకుందాం.

### 2. మైండ్ మ్యాపింగ్ : పిల్లలూ! జంతువుల గురించి మీకు ఏమి తెలుసో చెప్పండి.




పిల్లలూ.... జంతువుల గురించి బాగా చెప్పారు.

*(జంతువుల గురించి పిల్లలకు తెలిసిన విషయాలను చెప్పించాలి. బోర్డుపై మ్యాపింగ్ చుట్టు రాయాలి.)*

### 3. పాఠ్యాంశప్రకటన : నల్లబల్ల పని

**రకరకాల జంతువులు - ఏచెవులు దేనికున్నాయి.**

*(ఉపాధ్యాయుడు పాఠం పేరును నల్లబల్లపై రాయాలి)*

## II. పాఠాన్ని చదవడం, అర్థంకాని పదాలు గుర్తించడం - చర్చ.

- పిల్లలూ! రకరకాల జంతువులు పాఠాన్ని (19వ పేజి) వ్యక్తిగతంగా చదవండి.
- అర్థంకాని పదాలు / భావనలు / సాంకేతిక పదాలు గుర్తించి, వాటికింద గీత గీయండి.

### ✦ పూర్తితరగతిలో చర్చించడం :

- పిల్లలూ! కింద గీతగీసిన పదాలు చెప్పండి.

  *(పిల్లలూ చెప్పిన పదాలను నల్లబల్లపై రాయాలి. వాటిని చర్చించాలి.)*

© SCERT not to be republished

✦ **ఉపాధ్యాయుడు వివరించడం :**

*పిల్లలకు అర్థంకాని పదాలు అంటే కీలక పదాలు, సాంకేతికపదాలు ఉపాధ్యాయుడు వివరించాలి.*

✦ **నోటు పుస్తకాలలో రాయడం :**

- పిల్లలూ! నల్లబల్లపై రాసిన వాటిని నోట్ పుస్తకంలో రాసుకోండి.

✦ **ఉపాధ్యాయుడు పాఠం చదవడం :**

పిల్లలూ! 'రకరకాల జంతువులు' (పేజి నెం.19) పాఠం చదువుతాను చూడండి. జంతువుల గురించి తెలుసుకున్నాం కదా! చిత్రం గురించి మాట్లాడడం, పాఠాన్ని చదివాం కదా! ఇంకా జంతువుల గురించి ఏమి తెలుసుకోవాలనుకుంటున్నారో ప్రశ్నించండి.

**III. భావనల అవగాహన – చర్చ :**

**1. మాట్లాడించడం :** పిల్లలూ...పాఠం చదివారు కదా! మీకు ఏమి అర్థమైందో చెప్పండి.

**2. ప్రశ్నించుట :** పిల్లలూ.. పాఠం గురించి, చిత్రాల గురించి ఏమి తెలుసుకోవాలనుకుంటున్నారో ప్రశ్నించండి.

(పిల్లలు చెప్పిన ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి)

**3. పాఠ్యాంశ అవగాహన ప్రశ్నలు :**

పిల్లలూ! మీరు కొన్ని ప్రశ్నలు చెప్పారు కదా! నేను కూడా కొన్ని ప్రశ్నలు నల్లబల్లపై రాస్తాను. పరిశీలించండి.

పిల్లలూ! రకరకాల జంతువులు పాఠం 19వ పేజిలోని చిత్రాన్ని పరిశీలించండి. కింది ప్రశ్నలకు జవాబులు ఇవ్వండి.

1. చిత్రంలో ఏఏ జంతువులున్నాయి?
2. ఏ జంతువు చెవులు దేనికున్నాయి?
3. చెవులను బట్టి జంతువులను గుర్తించవచ్చా? ఎలా?

**కృత్యం 1:–** జంతువుల చార్టు ప్రదర్శించాలి.

(జంతువులన్ని ఒకే రకంగా ఉంటాయా? ప్రశ్నించి మాట్లాడించాలి)

**కృత్యం2:–** రకరకాల జంతువులు పేజి 19 చిత్రాన్ని పరిశీలించి ఏ చెవులు , ఏ జంతువుకు చెందినవో గుర్తించండి. ఇచ్చిన పట్టికలో రాయండి.

పిల్లలూ! ప్రశ్నలు పరిశీలించారు కదా! ఒక్కొక్కటి చర్చిద్దామా!

(ఉపాధ్యాయుడు ఒక్కొక్క ప్రశ్న గురించి పిల్లలతో చర్చిస్తూ పిల్లలు చెప్పిన సమాధానాలను కీలక పదాల రూపంలో మైండ్‌మ్యాపింగ్ చుట్టూ రాయాలి. అవసరమైతే తాను కూడా సమాధానాలను జోడించి ముగించాలి.)

**4. నైపుణ్యాలను అభ్యాసం చేయడం :**

- ఏనుగు, ఎలుక, కుందేలు చెవుల బొమ్మలు గీయండి.
- మీకు నచ్చిన జంతువు బొమ్మ గీయండి.

**IV ఇంటి పని !:**

పిల్లలూ.. మనం చర్చించిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

జంతువుల చిత్రాలను సేకరించి పాతనోట్‌బుక్‌లలో అతికించండి.

(ఉపాధ్యాయుడు సమయం ఉంటే తరగతిలో రాయంచాలి. సమయంలేకపోతే ఇంటిపనిగా ఇవ్వాలి.)

© SCERT not to be republished

## పీరియడ్ - 2

### I. ఉపోద్ఘాతం :

**1. పలకరింపు -** పిల్లలూ... ఎలా ఉన్నారు?

నిన్నటిరోజు మనం రకరకాల జంతువుల గురించి చదువుకున్నాం కదా!

**2. పునఃశ్చరణ - ప్రశ్నలు :**

పిల్లలూ! నిన్న జంతువుల గురించి కొంత తెలుసుకున్నారు కదా! మీకు ఏమి తెలుసో ప్రశ్నలు అడుగుతాను చెప్పండి.

పూర్తి తరగతి కృత్యం : 1) జంతువుల చెవులన్నీ ఒకే రకంగా ఉన్నాయా? అన్ని జంతువుల చెవుల బయటకు కన్పిస్తాయా? ఎవరు ఏ జంతువు బొమ్మ గీసారు?

(ఉపాధ్యాయుడు పిల్లలను ప్రశ్నలడుగుతూ మాట్లాడించాలి)

**3. పాఠ్యాంశ ప్రకటన :**

జంతువులు, చెవుల గురించి తెలుసుకున్నారు కదా! ఈరోజు మనం ఏ జంతువుల చెవులు బయటకు కనిపిస్తాయో, ఏ జంతువుల చెవులు బయటకు కనిపించవో తెలుసుకుందామా!

**చెవులు బయటకు కనిపించే జంతువులు**

**చెవులు బయటకు కనిపించని జంతువులు**

(ఉపాధ్యాయుడు పాఠ్యాంశంపేరును నల్లబల్లపై రాయాలి)

### II. పాఠాన్ని చదవడం, తెలియని పదాలు గుర్తించడం.

**✦ పాఠ్యాంశాన్ని చదవడం కీలకపదాలు గుర్తించడం :**

- పిల్లలు పాఠ్యపుస్తకంలోని 20,21 పేజీలలోని పాఠ్యాంశాన్ని చదవండి అర్థం కాని పదాలు గుర్తించి, గీతగీయండి.

**✦ పూర్తితరగతిలో చర్చించడం :**

పిల్లలూ - పదాలు గుర్తించారు కదా! వాటిని ఒక్కొక్కరు చెప్పండి. నల్లబల్లపై రాస్తాను.

(ఉపాధ్యాయుడు పదాలను, పూర్తి తరగతిలో చర్చించాలి.)

**✦ ఉపాధ్యాయుడు వివరించడం :**

- పిల్లలు చెప్పిన పదాలను నల్లబల్లపై రాసి ఉపాధ్యాయుడు వివరించాలి.

**✦ నోటు పుస్తకాలలో రాయడం :**

- పిల్లలూ- మనం చర్చించిన పదాలను నోట్‌పుస్తకంలో రాసుకొండి.

(అందరూ విద్యార్థులు నోట్‌పుస్తకాలలో రాసుకునేటట్లు చూడాలి)

© SCERT not to be republished

✦ **ఉపాధ్యాయుడు పాఠం చదవడం :**

- ఉపాధ్యాయుడు పుస్తకంలోని 20,21 పేజీలలోని పాఠాన్ని చదివి వినిపించాలి.
- పాఠ్యాంశం గురించి విద్యార్థులు ప్రశ్నించేలా ఉపాధ్యాయుడు ప్రోత్సహించాలి.

**III. భావనల అవగాహన – చర్చ :**

**1. మాట్లాడించడం :** పిల్లలూ...పాఠం చదివారు కదా! మీకు ఏమి అర్థమైందో చెప్పండి.

**2. ప్రశ్నించుట :** పిల్లలూ.. పాఠం గురించి ప్రశ్నించండి.

(ఉపాధ్యాయుడు పిల్లలు ప్రశ్నించేలా ప్రోత్సహించాలి)

**3. పాఠ్యాంశ అవగాహన ప్రశ్నలు :**

పిల్లలూ! మీరు కొన్ని ప్రశ్నలు చెప్పారు కదా! నేను కూడా కొన్ని ప్రశ్నలు నల్లబల్లపై రాస్తాను. పరిశీలించండి.

1. జంతువులన్నింటికి చెవులు ఉంటాయా? అన్ని జంతువుల చెవులు బయటకు కనిపిస్తాయా? వేటి చెవులు బయటకు కనిపిస్తున్నాయి?
2. పుస్తకంలోని 20వపేజి చిత్రాన్ని పరిశీలించి, 21పేజీలోని పట్టికలో రాయండి. (చెవులు కనిపించె, కనిపించని జంతువుల పట్టిక)
3. చెవులుండి కనబడని మరికొన్ని జంతువుల పేర్లు రాయండి.

పిల్లలూ! ప్రశ్నలు పరిశీలించారు కదా! ఒక్కొక్కటి చర్చిద్దామా!

(ఉపాధ్యాయుడు ఒక్కొక్క ప్రశ్న గురించి పిల్లలతో చర్చిస్తూ పిల్లలు చెప్పిన సమాధానాలను కీలక పదాల రూపంలో మైండ్‌మ్యాపింగ్ చుట్టూ రాయాలి. అవసరమైతే తాను కూడా సమాధానాలను జోడించి ముగించాలి.)

**4. నైపుణ్యాలను అభ్యాసం చేయడం :**

పిల్లలూ! చెవులు బయటకు కనిపించే జంతువుల బొమ్మలు గీద్దామా!

(ఉపాధ్యాయుడు పిల్లలు బొమ్మలు గీసేటట్లు పర్యవేక్షించాలి.)

**IV ఇంటి పని :**

మీ చుట్టూ గల జంతువుల గురించి తెలుసుకొని పట్టికలో రాయండి.

| **చెవులు కనిపించె జంతువులు** | **చెవులు కనిపించని జంతువులు** |
|---|---|
| | |

©SCERT not to be republished

## పీరియడ్ - 3

**I. ఉపోద్ఘాతం :**

**1. పలకరింపు -** పిల్లలూ - గుడ్‌మార్నింగ్. అందరూ బాగా చదువుతున్నారు కదా!

**2. పునఃశ్చరణ ప్రశ్నలు :**

- నిన్న మనం చెవులు బయటకు కనిపించే, కనిపంచని జంతువుల గురించి చదువుకున్నాం కదా!
- ఏయే జంతువుల చెవులు బయటకు కనిపిస్తున్నాయి, వేటివి కనిపంచడం లేదు? మీరెపుడైనా చూశారా?

**3. పాఠ్యాంశ ప్రకటన :**

పిల్లలూ... జంతువుల చర్మం గురించి ఈరోజు తెలుసుకుందామా?

**ఏ చర్మందేనిది**

(ఉపాధ్యాయుడు పాఠ్యాంశంపేరును నల్లబల్లపై రాయాలి)

**II. పాఠాన్ని చదవడం, తెలియని పదాలు గుర్తించడం.**

**✦ పాఠ్యాంశాన్ని చదవడం కీలకపదాలు గుర్తించడం :**

- పిల్లలూ- పాఠ్యపుస్తకం తీసి 21, 22వ పేజీలలోని పాఠ్యాంశాన్ని చదవండి. మీకు తెలియని పదాల కింద గీతగీయండి.

**✦ పూర్తితరగతిలో చర్చించడం :**

పిల్లలూ - పదాలు గుర్తించారు కదా! వాటిని చెప్పండి. నల్లబల్లపై రాస్తాను.

(పిల్లలు గుర్తించిన పదాలను ఒక్కొక్కరితో చెప్పిస్తూ నల్లబల్లపై రాయాలి. చర్చించాలి.)

**✦ ఉపాధ్యాయుడు వివరించడం :**

పిల్లలూ - ఒక్కొక్కపదం గురించి చర్చిద్దామా!

( పిల్లలకు అర్థంకాని పదాలను ఉపాధ్యాయుడు వివరించాలి.)

**✦ నోటు పుస్తకాలలో రాయడం :**

పిల్లలూ - నల్లబల్లపై రాసిన పదాలను మీ నోట్ పుస్తకంలో రాసుకోండి.

( నల్లబల్లపై గల పదాలను పిల్లలు నోటు పుస్తకాలలో రాయించాలి, ఉపాధ్యాయుడు పరిశీలించాలి.)

**✦ ఉపాధ్యాయుడు పాఠం చదవడం :**

పిల్లలూ.. మీరు పాఠం చదివారు కదా! ఇప్పుడు నేను కూడా చదువుతాను, అందరూ పాఠ్యపుస్తకం చూడండి. శ్రద్ధగా వినండి.

- పాఠ్యాంశాన్ని అర్థం చేసుకునేందుకు విద్యార్థులు ప్రశ్నించేలా ఉపాధ్యాయుడు ప్రోత్సహించాలి.

© SCERT not to be republished

## III. భావనల అవగాహన – చర్చ :

**1. మాట్లాడుట :** పిల్లలూ...పాఠం విన్నారు కదా! మీకు ఏమి అర్థమైందో ఒక్కొక్కరు లేచి మాట్లాడండి.

(ఉపాధ్యాయుడు అందరూ మాట్లాడేలా ప్రోత్సహించాలి)

**2. ప్రశ్నించుట :** పిల్లలూ.. పాఠం గురించి మరింత తెలుసుకొనుటకు ఒక్కరులేచి ప్రశ్నించండి.

(ఉపాధ్యాయుడు అందరు విద్యార్థులు ప్రశ్నించేలా ప్రోత్సహించాలి)

**3. పాఠ్యాంశ అవగాహన ప్రశ్నలు :**

పిల్లలూ! మీరు కొన్ని ప్రశ్నలు చెప్పారు కదా! నేను కూడా కొన్ని ప్రశ్నలు నల్లబల్లపై రాస్తాను. పరిశీలించండి.

1. పుస్తకంలోని 22వ పేజి చిత్రాన్ని పరిశీలింపజేసి, ఏయే జంతువులున్నాయో గుర్తించండి.
2. 22వ పేజీలోని చిత్రంలోగల చర్మం ఏ జంతువుదో గుర్తించి జతపరచండి.
3. చర్మం యొక్క ఉపయోగాలేవి?

పిల్లలూ! ప్రశ్నలు పరిశీలించారు కదా! ఒక్కొక్కటి చర్చిద్దామా!

(ఉపాధ్యాయుడు ఒక్కొక్క ప్రశ్న గురించి పిల్లలతో చర్చిస్తూ పిల్లలు చెప్పిన సమాధానాలను కీలక పదాల రూపంలో మైండ్‌మ్యాపింగ్ చుట్టూ రాయాలి. అవసరమైతే తాను కూడా సమాధానాలను జోడించి ముగించాలి.)

**4.నైపుణ్యాలను అభ్యాసం చేయడం :**

పిల్లలూ.. పులిపోలికలుగల (చర్మం ఆధారంగా) ఇంట్లో పెంచుకునే జంతువుయొక్క బొమ్మగీసి, రంగులు వేయండి.

## IV. ఇంటి పని :

చర్మంపై వెంట్రుకలు గల జంతువులు, చర్మంపై వెంట్రుకలు లేని జంతువుల పేర్లు పట్టికలో మీ ఇంట్లోవారిని అడిగి రాయండి.

| చర్మంపై వెంట్రుకలు గల జంతువులు | చర్మంపై వెంట్రుకలులేని జంతువులు |
|---|---|
| | |

© SCERT not to be republished

## పీరియడ్ - 4

**I. ఉపోద్ఘాతం :**

1. **పలకరింపు –** పిల్లలూ – గుడ్‌మార్నింగ్. నిన్నటి రోజు మనం జంతువులు వాటి చర్మాలు – చర్మంపై వెంట్రుకలు గలవి, వెంట్రుకలులేని వాటిగురించి చదువుకున్నాం కదా! మరి వాటి గురించి ఏమి అర్థమైందో చెప్పండి.

2. **పున:శ్చరణ ప్రశ్నలు :**

   ♦ అన్ని జంతువుల చర్మం ఒకేరకంగా ఉందా? చెవులు ఒకే విధంగా ఉన్నాయా? చెవులు, చర్మం ఆధారంగా జంతువులను వేరుచేయవచ్చా?

3. **పాఠ్యాంశ ప్రకటన :**

   జంతువులు, చర్మం, చెవులు ఆధారంగా ఎన్ని రకాలుగా ఉంటాయో చూద్దాం.

**జంతువులను చెవులు, చర్మం ఆధారంగా వర్గీకరించడం**

**II. పాఠాన్ని చదవడం, తెలియని పదాలు గుర్తించడం.**

✦ **పాఠ్యాంశాన్ని చదవడం కీలకపదాలు గుర్తించడం :**

♦ పిల్లలు పుస్తకంలోని 23,24వ పేజీలలోని పాఠ్యాంశాన్ని చదవండి అర్థం కాని పదాల కింద గీతగీయండి.

(ఉపాధ్యాయుడు పర్యవేక్షిస్తూ అందరూ చదివేటట్లు చూడాలి)

✦ **పూర్తితరగతిలో చర్చించడం :**

పిల్లలూ – పదాలు గుర్తించారు కదా! తెలియని పదాలను లేచి చదవండి.

(పిల్లలు చెప్పిన పదాలను నల్లబల్లపై రాయాలి. చర్చించాలి.)

✦ **ఉపాధ్యాయుడు వివరించడం :**

పిల్లలూ – నల్లబల్లపై రాసిన పదాల గురించి చర్చిద్దామా!

( పిల్లలకు అర్థంకాని పదాలను ఉపాధ్యాయుడు వివరించాలి.)

✦ **నోటు పుస్తకాలలో రాయడం :**

పిల్లలూ... చర్చించిన పదాలను మీ నోటుపుస్తకంలో రాసుకోండి.

(నల్లబల్లపై రాసిన పదాలను పిల్లలందరు తమనోటుపుస్తకాలలో రాసుకునేలా చూడాలి)

© SCERT not to be republished

✦ **ఉపాధ్యాయుడు పాఠం చదవడం :**

పిల్లలూ మీరు పాఠం చదివారు కదా! నేను కూడా పాఠం చదువుతాను చూడండి.

## III. భావనల అవగాహన – చర్చ :

**1. మాట్లాడుట :** పిల్లలూ...పాఠం మీరు చదివారు కదా! నేను కూడా చదివాను కదా! మీకు ఏమి అర్థమైందో ఒక్కొక్కరు మాట్లాడండి.

(ఉపాధ్యాయుడు అందరూ పిల్లలు మాట్లాడేలా ప్రోత్సహించాలి)

**2. ప్రశ్నించుట :** పిల్లలూ.. పాఠం గురించి తెలుసుకొనుటకు మీరు ఒక్కరు ప్రశ్నించండి.

(ఉపాధ్యాయుడు పిల్లలను ప్రశ్నలు అడిగేటట్లుప్రోత్సహించాలి. పిల్లలు అడిగిన ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి)

**3. పాఠ్యాంశ అవగాహన ప్రశ్నలు :**

పిల్లలూ! మీరు కొన్ని ప్రశ్నలు చెప్పారు కదా! నేను కూడా కొన్ని ప్రశ్నలు నల్లబల్లపై రాస్తాను. పరిశీలించండి.

1. 23వ పేజీలో జంతువులను చర్మం, చెవుల ఆధారంగా వర్గీకరించండి.
2. చెవులు కనిపించకుండ ఈకలు కల్గిన జంతువులు ఏవి?
3. చెవులు బయటకు కనిపించి, చర్మంపై వెంట్రుకలు కలిగిన జంతువులు ఏవి?
4. చర్మంపై పొలుసులు కలిగిన జంతువులు ఏవి?

పిల్లలూ! ప్రశ్నలు పరిశీలించారు కదా! ఒక్కొక్కటి చర్చిద్దామా!

(ఉపాధ్యాయుడు ఒక్కొక్క ప్రశ్న గురించి పిల్లలతో చర్చిస్తూ పిల్లలు చెప్పిన సమాధానాలను కీలక పదాల రూపంలో మైండ్‌మ్యాపింగ్ చుట్టూ రాయాలి. అవసరమైతే తాను కూడా సమాధానాలను జోడించి ముగించాలి.)

**4.నైపుణ్యాలను అభ్యాసం చేయడం :**

పిల్లలూ.. రకరకాల ఈకలు చూశారు కదా! వాటిని గీయండి. రంగులు వేయండి.

## IV. ఇంటి పని :

♦ పుస్తకంలోని 25వపేజి మొదట బాక్స్‌లో గల 'సేకరించండి' వివరాలు సేకరించి పట్టిక రూపంలో రాయండి.

© SCERT not to be republished

## పీరియడ్ - 5


**1. ఉపోద్ఘాతం :**

**1. పలకరింపు - గుడ్‌మార్నింగ్**

నిన్న మనం ఏయే జంతువుల చర్మం ఎలా వుంటుందో, వేటికి వెంట్రుకలుంటాయో, చెవులు బయటకు కనిపించేవి, కనిపించని జంతువుల గురించి తెలుసుకున్నాం కదా!

**2. పునఃశ్చరణ ప్రశ్నలు :**

పిల్లలూ - జంతువులు మనకు ఎలా ఉపయోగపడ్తాయో చెప్పండి.




✦ **పాఠ్యాంశాన్ని ప్రకటించడం :**

ఈరోజు మనం 'జంతువులతో ఉపయోగాలు' పాఠం చదువుకుందాం.

| **జంతువులతో ఉపయోగాలు** |
|---|

(ఉపాధ్యాయుడు పాఠ్యాంశంపేరును నల్లబల్లపై రాయాలి)

©SCERT not to be republished

**II. పాఠాన్ని చదవడం, తెలియని పదాలు గుర్తించడం - చర్చ**

✦ **పాఠ్యాంశాన్ని చదవడం కీలకపదాలు గుర్తించడం :**

- పిల్లలూ... పుస్తకంలోని 25వ పేజి జంతువులతో ఉపయోగాలు అనే పాఠ్యాంశాన్ని చదవండి. అర్థం కాని పదాల కింద గీతగీయండి.

✦ **పూర్తితరగతిలో చర్చించడం :**

పిల్లలూ - మీరు తెలియని పదాలు లేచి చదవండి.

( పిల్లలు గుర్తించిన కీలక పదాలను ఒక్కొక్కరితో చెప్పిస్తూ నల్లబల్లపై రాయాలి. చర్చించాలి.)

✦ **ఉపాధ్యాయుడు వివరించడం :**

పిల్లలూ...నల్లబల్లపై రాసిన పదాల గురించి చర్చిద్దామా!

- పిల్లలకు అర్థంకాని పదాలను ఉపాధ్యాయుడు వివరించాలి.

✦ **నోటు పుస్తకాలలో రాయడం :**

పిల్లలూ... చర్చించిన పదాలను మీ నోటుపుస్తకంలో రాసుకోండి.

నల్లబల్లపై రాసిన పదాలను పిల్లలందరు తమనోటుపుస్తకాలలో రాసుకునేలా చూడాలి.

✦ **ఉపాధ్యాయుడు పాఠం చదవడం :**

- పిల్లలూ మీరు పాఠం చదివారు కదా! నేను కూడా చదువుతాను శ్రద్ధగా వినండి.

## III. భావనల అవగాహన – చర్చ :

**1. మాట్లాడుట :** పిల్లలూ...పాఠం మీరు చదివారు కదా! నేను కూడా చదివాను కదా! మీకు ఏమి అర్థమైందో ఒక్కొక్కరు మాట్లాడండి.

(ఉపాధ్యాయుడు అందరూ పిల్లలు మాట్లాడేలా ప్రోత్సహించాలి)

**2. ప్రశ్నించుట :** పిల్లలూ.. పాఠం గురించి తెలుసుకొనుటకు మీరు ఒక్కరు ప్రశ్నించండి.

(ఉపాధ్యాయుడు పిల్లలను ప్రశ్నలు అడిగేటట్లుప్రోత్సహించాలి. పిల్లలు అడిగిన ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి)

**3. పాఠ్యాంశ అవగాహన ప్రశ్నలు :**

పిల్లలూ! మీరు కొన్ని ప్రశ్నలు చెప్పారు కదా! నేను కూడా కొన్ని ప్రశ్నలు నల్లబల్లపై రాస్తాను. పరిశీలించండి.

1. 25 పేజి చిత్రంలోని జంతువులను పరిశీలించండి. అది మనకు ఏవిధంగా ఉపయోగపడుతాయి?
2. ఆహారాన్నిచ్చే జంతువులు, వ్యవసాయపనులకు, ఇతరపనులకు ఉపయోగపడే జంతువులు ఏవో రాయండి.
3. 27వ పేజీలోని "మీకు తెలుసా" అంశాన్ని చదవండి. డైనోసార్స్ గురించి చెప్పండి.

పిల్లలూ! ప్రశ్నలు పరిశీలించారు కదా! ఒక్కొక్కటి చర్చిద్దామా!

(ఉపాధ్యాయుడు ఒక్కొక్క ప్రశ్న గురించి పిల్లలతో చర్చిస్తూ పిల్లలు చెప్పిన సమాధానాలను కీలక పదాల రూపంలో మైండ్‌మ్యాపింగ్ చుట్టూ రాయాలి. అవసరమైతే తాను కూడా సమాధానాలను జోడించి ముగించాలి.)

## IV. ఇంటి పని :

1. ఏయే జంతువు చర్మంతో ఏ వస్తువులు తయారు చేస్తారో తెలుసుకుని పట్టిక రాయండి.
2. పుస్తకంలోని 26పేజిలో గల 'సేకరించండి' పట్టికలోని వివరాలు చర్చించి రాయండి.

© SCERT not to be republished

## పీరియడ్ - 6

### I. ఉపోద్ఘాతం :

✦ **పలకరింపు - గుడ్‌మార్నింగ్**

నిన్నమనం జంతువుల వలన కలిగే ఉపయోగాల గురించి చదువుకున్నాం కదా! మనకు ఏ జంతువు ఏవిధంగా ఉపయోగపడుతుందో చెప్పండి.

మీరు పేపరుతో ఏఏ జంతువులు తయారు చేస్తారో చెప్పండి.

✦ **చిత్రాన్ని చూసిమాట్లాడడం!!**

పిల్లలూ.. పేజి నెం.27లోని పక్షుల ఆకారాలు గల బొమ్మలు చూడండి. అవి ఏ పక్షి ఆకారాలో చెప్పండి.

**కృత్యం 1:-** పిల్లలకు నచ్చిన జంతువుల ఆకారాలను పేపరుతో చేయించాలి ( వ్యక్తిగతంగా)

**కృత్యం2:-** పేపరుతో పక్షుల బొమ్మలు ఎలా తయారుచేయాలో ఉపాధ్యాయుడు సహకరిస్తూ పిల్లలచే చేయించాలి. తరగతిలో ప్రదర్శించాలి. (రంగు కాగితాలు ఉపయోగించాలి). వాటి గురించి విద్యార్థులే వివరించాలి.

పిల్లలూ.. చెప్పిన వాటిని నల్లబల్లపై రాయాలి. చర్చించాలి)

### II. ఇంటి పని :

1. బంకమట్టితో జంతువు/పక్షి బొమ్మలు తయారు చేసుకురండి.

## పీరియడ్ - 7

### I. ఉపోద్ఘాతం :

✦ **పలకరింపు -** గుడ్‌మార్నింగ్

♦ మనం నిన్నటివరకు 'రకరకాల జంతువులు' అనే పాఠం గురించి తెలుసుకున్నాం. ఈ రోజు పాఠం గురించి మీకు ఎంతవరకు అవగాహన అయ్యిందో తెలుసుకుందాం. పాఠం చివర ఉన్న 'కీలకపదాల' గురించి ఈ రోజు చర్చిద్దాం. ఒకసారి నేను మొత్తం కీలక పదాలు చదువుతాను, చూడండి.

**కీలక పదాలు**

(ఉపాధ్యాయుడు పాఠ్యాంశంపేరును నల్లబల్లపై రాయాలి)

© SCERT not to be republished

- ✦ **మొదటి పదం 'చర్మం'**

  - ♦ చర్మం గురించి చెప్పండి. వివిధ జంతువుల చర్మం ఎలా ఉంటుంది? వెంట్రుకలు ఉన్న, లేని, వివిధ రంగులలో ఉండే చర్మం ఉండే జంతువులు ఏవి? వాటికి ఉదాహరణలు చెప్పండి.

- ✦ **రెండవ పదం 'చెవులు బయటకు కనిపించే జంతువులు'**

  - ♦ చెవులు బయటకు కనిపించడం అంటే ఏమిటి? ఏఏ జంతువులకు చెవులు బయటకు కనిపిస్తాయి? వాటిలో మీరు వేటిని చూశారు?

(ఉపాధ్యాయుడు ఈ విధంగా ఒక్కో కీలక పదం గురించి తరగతిలోని ఒక్కో విద్యార్థికి ఎంతవరకు అవగాహన ఉందో తెలుసుకొనుటకు ప్రశ్నించాలి. విద్యార్థుల ప్రతిస్పందనను బట్టి ఒక్కో పదంపై ఎంతవరకు అవగాహన ఉందో తెలుసుకోవాలి)

(ఈవిధంగా మిగిలిన అన్ని పదాల గురించి ఒక పీరియడ్ మొత్తం చర్చించాలి. ఏవైనా కీలక పదాలు ఎక్కువ మంది విద్యార్థులకు అవగాహన లేనట్లయితే వాటి గురించి అభ్యసన సామగ్రితో మరల బోధనాభ్యసన నిర్వహించాలి. ఆ పదాలను నల్లబల్లపై రాసి 'ఇంటిపని'గా ప్రతి కీలక పదం గురించి కనీసం రెండు వాక్యాలు రాసుకొని రమ్మని చెప్పాలి.)

**II. ఇంటి పని :**

పిల్లలూ... మనం ఎంత వరకు నేర్చుకున్నాము నాలుగు ప్రశ్నలకు జవాబులు రాసుకురండి.

© SCERT not to be republished

## పీరియడ్ - 8

**1. ఉపోద్ఘాతం :**

- ✦ **పలకరింపు - గుడ్‌మార్నింగ్**

- ♦ 'మనం ఎంతవరకు నేర్చుకున్నాం' లోని నాలుగు ప్రశ్నలను నిన్న ఇంటిపని ఇచ్చాను కదా ఒక్కొక్కరు మీ నోటుపుస్తకాలు చూపించండి. మొదటి ప్రశ్న 'చెవులు బయటకి కనిపించే పది జంతువుల పేర్లు ఎంత మంది రాశారు ఒక్కొక్కరూ చూపించండి.

- ♦ మొదటి ప్రశ్నకు ఏమి రాశారో ఒక్కొక్కరు చెప్పండి. నల్లబల్లపై రాస్తాను. మొత్తం అంశాలను రాశాను కదా. ఇవి చెవులు బయటికి కనిపించే పది జంతువుల పేర్లు.

- ♦ కీలక పదాలపై మొత్తం విద్యార్థులకు బాగా అవగాహన ఉన్నట్లయితే మనం ఎంతవరకు నేర్చుకున్నానం లోని విషయావగాహన ప్రశ్నలను ఇంటిపనిగా ఇవ్వాలి. అవసరమైన సూచనలు ఇవ్వాలి. విద్యార్థులు రాసుకొని వచ్చిన వాటిని ఒక్కొక్కరిగా పరిశీలించాలి. ఇదే విధంగా ప్రతి ప్రశ్నకు సంబంధించి చేయాలి.

- ♦ 'మనం ఎంత వరకు నేర్చుకున్నాం'లోని ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం, ఇతర అభ్యాసాలను ఇంటి దగ్గర ప్రయత్నం చేయండి. నేను రేపు పరిశీలిస్తాను.

## పీరియడ్ - 9

1. **ఉపోద్ఘాతం :**

✦ **పలకరింపు - గుడ్‌మార్నింగ్**

- పాఠ్యపుస్తకంలోని బొమ్మలను పరిశీలించండి. వాటిని మీరెప్పుడైనా చూశారా? ఎక్కడ చూశారు? మొదటి బొమ్మలోని జంతువును చూడండి. దాని పేరేమి?
- దాని గురించి తెలుసుకొనుటకు మీరు ఏఏ ప్రశ్నలు అడుగుతారో అడగండి. నేను వాటిని నల్లబల్లపై రాస్తాను.
- ఖడ్గ మృగం గురించి ప్రతి విద్యార్థిని అడిగి నల్లబల్లపై రాయాలి. వాటి గురించి వివరించి అదే విధంగా చింపాంజి, పక్షి గురించి కూడా పిల్లలు ప్రశ్నింపజేసి వాటిని నల్లబల్లపై రాసి వివరించడం చేయాలి)
- పిల్లలూ - ప్రయోగాలు, ప్రాజెక్టులకు సంబంధించి మీకు కేటాయించిన పనిని రేపు తరగతి గదిలో ప్రదర్శించి వివరించాలి. ఆయా వివరాలతో రండి.

© SCERT not to be republished

## పీరియడ్ - 10

1. **ఉపోద్ఘాతం :**

✦ **పలకరింపు - గుడ్‌మార్నింగ్**

- మీకు ఇచ్చిన పనిని ఒక్కొక్కరు ప్రదర్శించండి. మొదటి అంశం మీ ప్రాంతంలోని పిల్లలు కనే జంతువులు, గుడ్డు పెట్టే జంతువులు వాటిలో ఎక్కువగా ఉన్నాయో పరిశీలించి రాసుకొని వచ్చిన అంశాలను ఇక్కడ ప్రదర్శించండి.
- వెంకట్, నీవు క్షేత్రపరిశీలనలో గమనించిన అంశాలు ఏవి? నీవు ప్రదర్శించిన అంశాలలో ఏవేవి ఉన్నాయి. నీవు నిర్ధారణకు వచ్చిన అంశాలు ఏవి?
- వెంకట్ చేసిన పనిని అందరూ పరిశీలించండి. అతడు తాను చేసిన పనిని వివరిస్తాడు. వినండి. (పాఠ్యాంశ బోధన సమయంలోనే ప్రయోగాలు, ప్రాజెక్టు పనులకు సంబంధించిన అభ్యాసాలు విద్యార్థులకు కేటాయించాలి. అవసరమైన సూచనలివ్వాలి. మనం ఎంతవరకు నేర్చుకున్నాం? అంశాల చర్చ సమయంలో విద్యార్థుల పనిని ప్రదర్శించమనాలి. ఒక్కొ ప్రదర్శన గురించి ఆయా విద్యార్థులతో చర్చించాలి. ఇలా ప్రతి ప్రశ్న గురించి చర్చించాలి.
- పిల్లలూ ఇంటిపనిగా మీకు ఇష్టమైన, పిల్లల్ని కనే జంతువు బొమ్మ గీసుకొని రండి.

## పీరియడ్ - 11

**1. ఉపోద్ఘాతం :**

✦ **పలకరింపు - గుడ్‌మార్నింగ్**

♦ పిల్లలూ, మీరు వేసిన బొమ్మలు చూపండి. రంగులు ఎలా వేశారో పరిశీలిస్తాను. ఆ జంతువు గురించి మీకు తెలిసిన అంశాలు కూడా చెప్పాలి. (ప్రతి విద్యార్థి వేసిన బొమ్మను పరిశీలించాలి. ఆ జంతువు గురించి విద్యార్థికి ఏమి తెలుసో ప్రశ్నించి తెలుసుకోవాలి)

♦ ఈ విధంగా ప్రశంస, విలువలు, జీవవైవిధ్యానికి సంబంధించిన ప్రశ్నలను అడిగి వారి ఆలోచనల్లో, ప్రవర్తనలో మార్పు ఎంత వరకు ఉందో తెలుసుకోవాలి.

♦ ఇప్పుడు కొన్ని విషయాలు అడుగుతాను మీరు ఒక్కొక్కరు చెప్పండి.

మనం ఉండడానికి నివాసం, నీళ్లు, ఆహారం అవసరం కదా! మన చుట్టు పక్కల జంతువులు, పక్షులు నివసించడానికి మీరేమి చేస్తారు? నిజంగా జంతువులు, పక్షులు మీకు కనబడితే మీరేం చేస్తారు?

♦ ఎప్పుడైనా అటువంటి వాటిని చూశారా? చూస్తే ఏం చేశారు?

## పీరియడ్ - 12

**1. ఉపోద్ఘాతం :**

✦ **పలకరింపు - గుడ్‌మార్నింగ్**

♦ ప్రతి ఒక్కరు పాఠ్యపుస్తకం తెరవండి. నేనివి చేయగలనా? అనే వాక్యాలను నేను చదువుతాను. మీరు చూడండి. మొదటి వాక్యం చూడండి.

• జంతువుల మధ్య పోలికలు, భేదాలు రాయగలను, ఎంతమంది రాయగలరో చేతులు పైకెత్తండి. రాయగలిగినవారు 'అవును' అని పుస్తకంలో గుర్తించండి. రాయలేనివారు 'కాదు' అని గుర్తించండి.

♦ ఈ విధంగా ప్రతి వాక్యాన్ని చదివి ఎంత మంది విద్యార్థులు చేయగలరో, చేయలేరో గుర్తించాలి. చేయలేని విద్యార్థులకు సంబంధించి తిరిగి అవగాహన కొరకు బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. ఒక్కో వాక్యం గురించి మరల వివరించాలి.

© SCERT not to be republished

# 2. ఎవరేం పని చేస్తారు

3వ తరగతి

**లక్ష్యాలు**

**1. విషయావగాహన :**

- ♦ కుటుంబంలో ఎవరేం పని చేస్తారో చెప్పగలుగుతారు.
- ♦ ఆదాయం కోసం చేసే పనులను గుర్తించగలుగుతారు.
- ♦ ఇంటి పనులు ఏవో గుర్తించగలుగుతారు. ఎవరికి ఎవరు ఏవిధంగా సహాయ పడతారో చెప్పగలుగుతారు.
- ♦ గ్రామంలో ఏఏ వృత్తుల వారు ఉంటారో గుర్తించగలుగుతారు.
- ♦ బడి ఈడు గల పిల్లలు బడి ఎందుకు మానివేస్తారో తెలుసుకుంటారు
- ♦ ఇంటి పనులకు బయటి పనులకు గల బేధాలను చెప్పగలుగుతారు.

**2. బొమ్మలు గీయండి - రంగులు వేయండి :**

- ♦ వివిధ వృత్తుల వారు వాడే పనిముట్ల బొమ్మలను గీయగలుగుతారు.
- ♦ వివిధ పనివారు తయారు చేసే వస్తువుల బొమ్మలను గీసి, రంగులు వేయగలుగుతారు.

**3. సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టుపనులు :**

- ♦ రకరకాల పనులు చేసే వారి వివరాలు సేకరించగలుగుతారు.
- ♦ తను చుట్టు ప్రక్కల ఇళ్ళలో ఎవరెవరు ఏఏ పనులు చేస్తారో సేకరించగలుగుతారు.
- ♦ వివిధ వృత్తుల వారి చిత్రాలను, వారు చేసే వస్తువుల చిత్రాలను సేకరించి ఆల్బమ్ తయారు చేస్తారు.

**4. ప్రశంస :**

- ♦ వృత్తి పని చేసేవారి పట్ల గౌరవభావం చూపుతారు.
- ♦ తల్లిదండ్రుల పనులలో సహాయం చేస్తారు.
- ♦ అందరు కలిసి పనిచేసే కుటుంబం పట్ల ఆదర్శభావాన్ని కలిగి ఉంటారు.

**5. ప్రశ్నించడం :**

- ♦ వివిధ వృత్తుల వారి గురించి ప్రశ్నిస్తారు.
- ♦ ఇంట్లో ఎవరు ఏ పని చేస్తారో తెలుసుకొనుటకు ప్రశ్నిస్తారు.
- ♦ ఏదైనా ఒక వృత్తి పనివారు చేసే పనిని గురించి తెలుసుకోవడానికి ప్రశ్నిస్తారు.
- ♦ ఆదాయం కోసం చేసే పనుల గురించి తెలుసుకోవడం కోసం ప్రశ్నిస్తారు.

© SCERT not to be republished

# 2. ఎవరేం పని చేస్తారు


## బోధనా ప్రణాళిక – 1

3వ తరగతి

**I. ఉపోద్ఘాతం :**

**1. పలకరింపు :** పిల్లలు గుడ్‌మార్నింగ్, నిన్నటిరోజు మనం కుటుంబం గురించి చదువుకున్నాం కదా!

**2. మైండ్‌మ్యాపింగ్ :** పిల్లలూ.. పనుల గురించి మీకేమి తెలసో చెప్పండి.




(ఉపాధ్యాయుడు విద్యార్థుల పూర్వ జ్ఞానంపై ప్రశ్నలు అడిగి నల్లబల్లపై రాయాలి)

**3. పాఠ్యాంశప్రకటన :** పనుల గురించి చాలా విషయాలు చెప్పారుకదా!

పాఠ్యాంశం గురించి వివరంగా తెలుసుకుందామా!

ఎవరేం పనిచేస్తారు

**II. పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు గుర్తించుట :**

పిల్లలు 12,13వ పేజీలోని పాఠాన్ని చదవండి, మీకు అర్థంకాని పదాల కింద గీత గీయండి.

ఉదా॥ పరిశీలన, సహాయం, ఫ్యాక్టరి, ఆదాయం

పిల్లలు, మీరు గీత గీసిన పదాలను ఒక్కొక్కరుగా చదవండి.

(ఉపాధ్యాయుడు పిల్లలు చదివిన పదాలను నల్లబల్లపై రాయాలి

నల్లబల్లపై రాసిన పదాలను పిల్లలచే జట్లలో / పూర్తి తరగతి కృత్యంగా చర్చింపచేస్తూ వివరించాలి.)

**ఉపాధ్యాయుడు పాఠం చదువుట :**

పిల్లలు నేను ఇప్పుడు 12, 13వ పేజీలోని పాఠాన్ని చదువుతాను మీరు మీ పాఠ్యపుస్తకాలలో చూడండి.

**III. భావనల అవగాహన – చర్చ :**

**1. మాట్లాడించడం!! :**

పిల్లలు మీరు పాఠంచదివారు కదా! నేను చదివింది విన్నారు కదా! మీకు ఏమి అర్థమైందో చెప్పండి.

(అందరు విద్యార్థులు మాట్లాడేలా చూడాలి)

**2. ప్రశ్నించడం! :**

మీరు చదివిన పాఠం గురించి ఇంకా మీరు ఏమేం తెలుసుకోవాలనుకుంటున్నారో ప్రశ్నించండి.

(విద్యార్థులు అడిగిన ప్రశ్నలను ఉపాధ్యాయుడు నల్లబల్లపై రాయాలి)

© SCERT not to be republished

**3. పాఠ్యాంశ అవగాహన ప్రశ్నలు :**

1) 12వ పేజీలోని చిత్రంలో ఎవరు ఎవరు ఏ, ఏ పనులు చేస్తున్నారో పరిశీలించి చెప్పండి?

2) ఇంట్లో ఒకరికి ఒకరు సహాయం చేసుకోకపోతే ఏమౌతుంది?

3) ఇంట్లోని పెద్దవారు ఎలాంటిబయటి పనులు చేస్తారు?

(ఉపాధ్యాయుడు ప్రశ్నలను నల్లబల్లపై రాసి పిల్లలచె చర్చింపజేయాలి, వివరించాలి. నల్లబల్లపై రాసిన ప్రశ్నలకు పిల్లలు చెప్పే సమాధానాలు కాన్సెప్ట్ మ్యాప్ మాదిరిగా నల్లబల్లపై రాయాలి. పిల్లలకు వివరించాలి)

## VI. ఇంటిపని :

1. కింద పట్టికలోని సమాచారాన్ని మీ ఇంట్లో, చుట్టుపక్కల ఇండ్లలో సేకరించండి.

| క్ర. సం. | బయటపని చేసేవారి పేరు | ఇంట్లోపనిచేసేవారిపేరు | బయటపనిపేరు | ఎందుకు చేస్తున్నారు |
|---|---|---|---|---|
| 1 | | | | |
| 2 | | | | |
| 3 | | | | |
| 4 | | | | |
| 5 | | | | |

© SCERT not to be republished

# 2. ఎవరేం పని చేస్తారు

## బోధనా ప్రణాళిక -2

3వ తరగతి

**I. ఉపోద్ఘాతం :**

**1. పలకరింపు :** పిల్లలు గుడ్‌మార్నింగ్, నిన్న మనం కుటుంబం గురించి చదువుకున్నాం కదా!

**2. పునఃశ్చరణ ప్రశ్నలు :** పిల్లలూ కుటుంబం గురించి మీకు ఏమి అర్థమైందో చెప్పండి.

- చిత్రంలో కమలవాళ్ళ తాతయ్య ఏ పని చేస్తున్నాడు?
- పెద్దవాళ్ళు ఎలాంటి బయటిపనులు చేస్తారు!
- బయటి పనులు ఎందుకు చేస్తారు?
- మీ ఇంట్లో ఎవరికి, ఎవరు ఎలాంటి సహాయం చేస్తారు?

(నిన్నటి పాఠాన్ని పునఃశ్చరణ గావించి ఈరోజు చదువుకునే పాఠ్యాంశాన్ని ఉపాధ్యాయుడు ప్రకటించాలి)

**3. పాఠ్యాంశ ప్రకటన :**

ఈరోజు మనం "ఒకరికి ఒకరు సహకరించుకోవడం" గురించి నేర్చుకుందాం.

**II. పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు గుర్తించుట :**

**పిల్లలచే చదివించడం :**

- పిల్లలు మీరందరు పాఠ్యపుస్తకంలోని 13, 14వ పేజీలోని పాఠాన్ని చదవండి, అర్థంకాని పదాల కింద గీత గీయండి.

ఉదా॥ సహకారం, వ్యక్తులు

పిల్లలు మీరు గీత గీసిన పదాలను ఒక్కొక్కరుగా చెప్పండి.

(ఉపాధ్యాయుడు పిల్లలు చెప్పిన పదాలను నల్లబల్లపై రాయాలి)

పిల్లలు నల్లబల్లపై రాసిన పదాలను తమనోటుబుక్‌లలో రాసుకొని జట్లలో చర్చించాలి, ఉపాధ్యాయుడు వివరిస్తు ముగించాలి.

**ఉపాధ్యాయుడు పాఠం చదువుట :**

పిల్లలూ పాఠ్యాంశాన్ని నేను చదువుతాను పాఠ్యపుస్తకాలలో చూడండి.

**III. భావనల అవగాహన – చర్చ :**

**1. మాట్లాడించడం!! :**

పిల్లలు ఈరోజు పాఠ్యాంశాన్ని ముందుగా మీరు చదివినారు కదా, తరువాత నేను చదివినాను కదా! అయితే పాఠ్యాంశం గురించి మీకు ఏమి అర్థం అయిందో చెప్పండి.

(ఇలా అందరు విద్యార్థులు మాట్లాడేటట్లు చూడాలి)

© SCERT not to be republished

**2. ప్రశ్నించడం! :**

పిల్లలు మనం పాఠాన్ని చదివాం, మాట్లాడాం కదా, ఇంక పాఠం గురించి మీరు ఏమి తెలుసుకోవాలనుకుంటున్నారో ప్రశ్నించండి.

(ఉపాధ్యాయుడు పిల్లలు చెప్పిన ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి)

**3. పాఠ్యాంశ అవగాహన ప్రశ్నలు :**

- ✦ మీ ఇంట్లో అందరు కలిసి చేసేపనులు ఏవి?
- ✦ మీరు మీ ఇంట్లో ఏయే పనులలో ఎవరెవరికి సహకరిస్తారు?
- ✦ కుటుంబంలో తండ్రి, తల్లి చేసేపనులు ఏవి?

(ఉపాధ్యాయుడు ప్రశ్నలను నల్లబల్లపై రాసి చర్చించాలి. నల్లబల్లపై రాసిన ప్రశ్నలను కాన్సెప్ట్‌మ్యాపింగ్ విదానంలో పిల్లలచే చర్చించి పిల్లలు చెప్పే పదాలు నల్లబల్లపై రాయాలి వివరించాలి)

**4. నైపుణ్యాలు అభ్యాసం చేయుట :**

- ✦ పాఠ్యపుస్తకం 14వ పేజి పట్టికను జట్లలో చర్చించి పాఠ్యపుస్తకం పట్టికలో రాయండి.
- ✦ ఏవేని రెండు వంట పాత్రల బొమ్మలు గీయండి.
- ✦ 14వ పేజీలోని ప్రశ్నలు పూర్తిచేయండి.

**VI. ఇంటిపని :**

✦ అమ్మ చేసేపనులలో వాడే పనిముట్లు, నాన్న చేసే పనులలో వాడేపనిముట్లు ఏవో మీ తల్లితండ్రులను అడిగి రాయండి.

© SCERT not to be republished

# 2. ఎవరేం పని చేస్తారు

## బోధనా ప్రణాళిక - 3

3వ తరగతి

**I. ఉపోద్ఘాతం :**

**1. పలకరింపు :** పిల్లలు..... గుడ్‌మార్నింగ్. నిన్న మనం ఒకరికి ఒకరు సహకరించుకోవడం అనే పాఠం చదువుకున్నాం కదా!

**2. పునఃశ్చరణ ప్రశ్నలు :**

- మీకుటుంబంలో ఒకరికి ఒకరు సహాయం చేసుకుంటారా?
- మీరు ఏఏ పనులలో సహాయం చేస్తారు?
- అందరూ కలసి చేసే పనులు ఏవి?

(పై ప్రశ్నలు ప్రశ్నించి నిన్నటి పాఠం గురించి పునఃశ్చరణ గావించాలి)

**3. పాఠ్యాంశ ప్రకటన :**

పిల్లలూ.. ఈరోజు వృత్తులు అనే పాఠ్యాంశం గురించి చదువుకుందాం. పాఠ్యాంశాన్ని నల్లబల్లపై రాయాలి.

**II. పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు గుర్తించుట - చర్చ :**

**పిల్లలచే చదివించడం :**

పిల్లలు మీరందరు పాఠ్యపుస్తకంలోని 14, 15వ పేజీలోని పాఠాన్ని చదవండి, అర్థంకాని పదాల కింద గీత గీయండి.

ఉదా॥ అవసరాలు, వృత్తులు, క్షవరం

పిల్లలు మీరు గీత గీసిన పదాలను ఒక్కొక్కరుగా చదవండి.

(ఉపాధ్యాయుడు పిల్లలు చెప్పిన పదాలను నల్లబల్లపై రాయాలి)

నల్లబల్లపై రాసిన పదాలను పిల్లలు తమనోటుబుక్‌లలో రాసుకొని జట్లలో చర్చించాలి, ఉపాధ్యాయుడు నల్లబల్లపై పదాలను వివరిస్తు ముగించాలి.

**ఉపాధ్యాయుడు పాఠం చదువుట :**

ఉపాధ్యాయుడు పిల్లలు చదివిన పాఠ్యాంశాన్ని (14, 15వ పేజీలు) చదవాలి. పిల్లలందరు తమ పాఠ్యపుస్తకాలలో చూడాలి. (పిల్లలూ.. పాఠం నేను కూడా చదువుతాను. అందరూ పాఠ్యపుస్తకంలో చూడండి.)

**III. భావన అవగాహన - చర్చ :**

**1. మాట్లాడించడం!! :**

పిల్లలు ఈరోజు పాఠాన్ని ముందుగా మీరు చదివినారు కదా, తరువాత నేను చదివింది విన్నారు కదా! ఈ పాఠంలో మీకు ఏమి అర్థం అయిందో చెప్పండి.

(ఉపాధ్యాయుడు అందరు పిల్లలు మాట్లాడేటట్లు ప్రోత్సహించాలి)

© SCERT not to be republished

**2. ప్రశ్నించుట :**

పిల్లలు మనం ఈ రోజు పాఠాన్ని చదివాము, మాట్లాడాము కదా, ఇంకా ఏమి తెలుసుకోవాలనుకుంటున్నారో ప్రశ్నించండి

(ఉపాధ్యాయుడు పిల్లలు చెప్పిన ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి)

**3. పాఠ్యాంశ అవగాహన ప్రశ్నలు :**

- ✦ గ్రామంలో ఏఏ పనులు చేసేవారు ఉంటారు?
- ✦ మన అవసరాలు తీరాలంటే కుటుంబంలో ఎవరెవరు పని చేస్తారు?

(ఉపాధ్యాయుడు ప్రశ్నలను నల్లబల్లపై రాసి చర్చించాలి. నల్లబల్లపై రాసిన ప్రశ్నలయిజ పిల్లలు చెప్పే సమాధానాలను కానెప్ట్‌మ్యాపింగ్‌చుట్టూ నల్లబల్లపై రాయాలి)

**3. నైపుణ్యాలు అభ్యాసం చేయుట :**

- ✦ పిల్లలచే పేపరు బుట్టలు తయారు చేయించాలి.
- ✦ పిల్లలచే పేపరు పువ్వులను తయారు చేయించాలి.
- ✦ టైలర్ వాడే పనిముట్ల చిత్రాలను గీయండి.

**VI. ఇంటిపని :**

✦ మీ ఊరిలో ఒక వృత్తిపని చేసే వారి ఇంటికి వెళ్ళివారు చేసే పని, తయారు చేసే వస్తువులు, వాడే పనిముట్లు వివరాలు సేకరించి ప్రదర్శించండి.

© SCERT not to be republished

# 2. ఎవరేం పని చేస్తారు

## బోధనా ప్రణాళిక -4

3వ తరగతి

**I. ఉపోద్ఘాతం :**

**1. పలకరింపు :** పిల్లలు..... గుడ్‌మార్నింగ్. నిన్నటి రోజు మనం వృత్తుల గురించి చదువుకున్నాం కదా! దాని గురించి మాట్లాడుకుందాం.

**2. పునఃశ్చరణ ప్రశ్నలు :**

- కొమరయ్య ఏ వృత్తి చేస్తున్నాడు?
- కఱ్ఱ పని చేసే శంకరయ్యది ఏ వృత్తి?
- మీ గ్రామంలో ఏఏ వృత్తులు వారు ఉన్నారు?
- మీ ఊరిలో కాలువలు తీయడం, రోడ్లు ఊడవడం ఎవరు చేస్తారు?

(పై ప్రశ్నలు ప్రశ్నించి నిన్నటి పాఠం గురించి పునఃశ్చరణ గావించాలి)

**3. పాఠ్యాంశ ప్రకటన :**

పిల్లలూ.. ఈరోజు మనం మరొక పాఠం చదువుకుందామా!

పనిచేసే పిల్లలు

(ఉపాధ్యాయుడు పాఠంపేరును నల్లబల్లపై రాయాలి)

© SCERT not to be republished

**II. పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు గుర్తించుట :**

**పిల్లలచే చదివించడం :**

పిల్లలు.... మీరందరు పాఠ్యపుస్తకంలోని 16వ పేజీలోని పాఠాన్ని చదవండి, అర్థంకాని పదాల కింద గీత గీయండి.

ఉదా॥ ఇష్ట, కూలీ, నష్టం

పిల్లలు మీరు గీత గీసిన పదాలను ఒక్కొక్కరుగా చదవండి.

(ఉపాధ్యాయుడు పిల్లలు చెప్పిన పదాలను నల్లబల్లపై రాయాలి)

నల్లబల్లపై రాసిన పదాలను పిల్లలు తమనోటుబుక్‌లలో రాసుకొని జట్లలో చర్చించాలి, ఉపాధ్యాయుడు నల్లబల్లపై పదాలను వివరిస్తు ముగించాలి.

**ఉపాధ్యాయుడు పాఠం చదువుట :**

ఉపాధ్యాయుడు పిల్లలు చదివిన పాఠ్యాంశాన్ని (16వ పేజీ) చదవాలి. పిల్లలందరు తమ పాఠ్యపుస్తకాలలో చూడాలి.

## III. భావన అవగాహన - చర్చ :

### 1. మాట్లాడించడం!! :

పిల్లలు ఈరోజు పాఠాన్ని ముందుగా మీరు చదివినారు కదా, తరువాత నేను చదివింది విన్నారు కదా! మీకు ఏమి అర్థం అయిందో చెప్పండి.

(ఉపాధ్యాయుడు విద్యార్థులందరిచే పాఠం గురించి మాట్లాడించాలి)

### 2. ప్రశ్నించుట :

పిల్లలు మనం ఈ రోజు పాఠాన్ని చదివాము, మాట్లాడాము కదా, ఇంకా ఏమి తెలుసుకోవాలనుకుంటున్నారో పశ్నించండి.

(ఉపాధ్యాయుడు పిల్లలు చెప్పిన ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి)

### 3. పాఠ్యాంశ అవగాహన ప్రశ్నలు :

- ✦ కమల బడికి ఎందుకు వెళ్ళడం లేదు?
- ✦ ఖాళీ సమయాలలో కమల ఏమి చేస్తుంది?
- ✦ కమల తల్లిదండ్రులలు ఏ పనులు చేస్తారు?
- ✦ పిల్లలు బడికి వెళ్ళకుండా పనికి వెళ్ళడం వలన కలిగే నష్టం ఏమిటి?

(ఉపాధ్యాయుడు ప్రశ్నలను నల్లబల్లపై రాసి చర్చించాలి. నల్లబల్లపై రాసిన ప్రశ్నల సమాధానాలను కాన్సెప్ట్‌మ్యాపింగ్ చుట్టూ రాస్తూ, అవసరమైతే తానుకూడా చూపిస్తూ ముగించాలి.)

### 4. నైపుణ్యాలు అభ్యాసం చేయుట :

- ✦ పిల్లలు ఆడుకునే ఏవైనా రెండు ఆట బొమ్మలను గీయండి.

## VI. ఇంటిపని :

✦ మీ ఊరిలో గల బడిమనేసిన పిల్లల ఇళ్ళకు వెళ్ళి, వారిపేరు, బడి మానివేయడానికి గల కారణాలు, ప్రస్తుతం చేస్తున్న పని వంటి వివరాలు రాసుకుని రండి.

© SCERT not to be republished

# మన ఆహారం - మన ఆరోగ్యం

4వ తరగతి

**I. లక్ష్యాలు :**

**1. విషయావగాహన :**

- సామూహిక భోజనాలు ఎప్పుడెప్పుడు జరుగుతాయో వివరిస్తాడు.
- సామూహిక భోజనాల వల్ల కలిగే లాభాలను చెబుతారు.
- పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఎలా ఉంటే బాగుంటుందో ఆలోచిస్తారు? వృధా కాకుండా జాగ్రత్తలు తీసుకుంటారు.
- పాడైపోయిన ఆహారం వల్ల జరిగే నష్టాలను వివరిస్తారు.
- ఆహార పదార్థాలు పాడైపోవడానికి కారణాలు చెపుతారు.
- ఆహార పదార్థాలు నిల్వచేసే మార్గాలను వివరిస్తారు.

**2. ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం :**

- ఆహార పదార్థాలు వృధా చేయడానికి కారణాలను ప్రశ్నిస్తారు.
- పాఠశాల మధ్యాహ్నభోజనంలోని మెనూపై ప్రశ్నించగలుగుతారు.
- ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు వల్ల కలిగే పర్యావరణ నష్టంపై ప్రశ్నలు అడుగగలుగుతారు.

**3. ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు :**

- ఆహార పదార్థాలు ఏవిధంగా చెడిపోతాయో, వాటిని పాడుచేసే వివిధ పరిస్థితులను పరిశీలిస్తారు.
- జనతా ఫ్రిజ్ తయారుచేసి ఉపయోగాలను వివరిస్తారు.

**4. సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టుపనులు :**

- పాఠశాల మధ్యాహ్న భోజనంలో వారంరోజులపాటు వడ్డించిన ఆహారం, వారుకోరుకునే ఆహారం గురించి సమాచారం సేకరించి విశ్లేషిస్తారు.
- వివిధ రకాల ఆహార పదార్థాలు, ధాన్యం, పప్పులు నిల్వచేసే పద్ధతులపై సమాచారాన్ని సేకరిస్తారు. ప్రదర్శిస్తారు.

**5. పట నైపుణ్యాలు, బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం ద్వారా భావప్రసారం :**

- జనతా ఫ్రిజ్ బొమ్మగీచి భాగాలను వివరిస్తారు.

©SCERT not to be republished

- ఆకులను సేకరించి విస్తరాకులు తయారు చేసి ప్రదర్శిస్తారు.

**6. ప్రశంస, విలువలు, జీవవైవిధ్యం పట్ల స్పృహకల్గి ఉండడం :**

♦ సహపంక్తి భోజనాలు, వనభోజనాలు, సామూహిక భోజనాల ఆవశ్యకతను గుర్తిస్తారు. వాటిలో పాల్గొని అనుభూతి చెందుతారు.

- ఇళ్ళలోనూ, విందుల్లోనూ ఆహార పదార్థాలు వృధా చేయకుండా పొదుపు పాటిస్తారు.
- ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించుకొంటారు.
- మనం తినే ఆహారం ఉత్పత్తి చేయడంలో దాగి ఉన్న శ్రమను గుర్తించి ప్రశంసిస్తారు.

© SCERT not to be republished

# మన ఆహారం - మన ఆరోగ్యం


## బోధనా ప్రణాళిక - 1

4వ తరగతి

**I. ఉపోద్ఘాతం :**

**1. పలకరింపు :** శుభోదయం పిల్లలూ! మీరంతా భోంచేసి వచ్చారా? ఏమేమి తిన్నారు?

**2. మైండ్‌మ్యాపింగ్ :** పిల్లలూ! మనం తీసుకొంటున్న ఆహారం గురించి, ఎటువంటి ఆహారం తీసుకొంటే ఆరోగ్యం బావుటుందో మీకు తెలిసిన విషయాలు చెప్పండి.




ఉపాధ్యాయుడు ఆహారం - అరోగ్యంకు సంబంధించిన విషయాలు పిల్లలతో చర్చిస్తూ వారు చెప్పిన అంశాలను నల్లబల్లపై రాయాలి.

**3. పాఠ్యాంశప్రకటన :** గుడ్! ఈరోజు మనం "మనం ఆహారం - మన ఆరోగ్యం" గురించి తెలుసుకుందాం!

(ఉపాధ్యాయుడు పాఠం పేరును నల్లబల్లపై రాయాలి)

**II. పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు గుర్తించుట :**

పిల్లలు 121,122 పేజీలలో వనభోజనాలు అంశం వరకు ఉన్న పాఠం చదవండి, మీకు అర్థంకాని పదాల కింద గీత గీయండి.

పిల్లలూ! అందరూ చదివారు కదా! ఇప్పుడు గీతగీచిన పదాలను ఒక్కొక్కరుగా చెప్పండి.

ఉదా : పిక్నిక్, సున్నుండలు, అంబలి, సామూహిక భోజనాలు మొ॥నవి.

(పిల్లలు చెప్పిన పదాలను నల్లబల్లపై రాయాలి)

పిల్లలూ! ఇప్పుడు మీరు చెప్పిన పదాల గురించి చర్చిద్దామా!

(విద్యార్థులచే జట్లలో చర్చింపజేయాలి. అవసరమైతే ఉపాధ్యాయుడు వివరణ ఇవ్వాలి)

**ఉపాధ్యాయుడు పాఠం చదువుట :**

పిల్లలూ! ఇప్పుడు నేను ఈ పాఠాన్ని చదువుతాను మీరు మీ పాఠ్యపుస్తకాలలో చూడండి.

**III. భావనల అవగాహన - చర్చ :**

**1. మాట్లాడించడం!! :**

పిల్లలూ! మీరు పాఠంచదివారు కదా! అలాగే నేను చదివింది విన్నారు కదా! మీకు ఏం అర్థం అయిందో చెప్పండి.

(ఉపాధ్యాయుడు విద్యార్థులందరినీ మాట్లాడేలా చూడాలి)

© SCERT not to be republished

**2. ప్రశ్నించడం! :**

పిల్లలూ! మీరు చదివిన పాఠం గురించి ఇంకా ఏమేమి తెలుసుకోవాలనుకొంటున్నారో ప్రశ్నించండి.

(విద్యార్థులు అడిగిన ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి)

**3. పాఠ్యాంశ అవగాహన ప్రశ్నలు :**

- ✦ మనకు ఆహారం ఎక్కడి నుండి లభిస్తుంది?
- ✦ అందరి ఆహారపు అలవాట్లు ఒకేలా ఉంటాయా?
- ✦ ఇతరులకు కలిసి భోజనం చేయడం మీకిష్టమా? ఎందుకు?
- ✦ ఏఏ సందర్భాలలో ఇతరులతో కలిసి సామూహిక భోజనాలు చేస్తారు?
- ✦ సామూహిక భోజనాల పట్ల ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయి?

(ప్రశ్నలను నల్లబల్లపై రాయలి)

♦ **చర్చ - ముగింపు ! :**

పిల్లలూ! నల్లబల్లపై రాసిన ప్రశ్నలను జట్లలో మీ మిత్రులతో చర్చించండి.

(విద్యార్థులు జట్లలో చర్చించిన తర్వాత ప్రతి ప్రశ్నపై మొత్తం తరగతిలో చర్చింపజేసి విద్యార్థులు చెప్పిన అంశాలలోని కీలక పదాలను నల్లబల్లపై రాసి అవసరమైన వివరణ ఇస్తూ ముగించాలి.)

**4. నైపుణ్యాలు అభ్యాసం :**

- ✦ పిల్లలూ! పిక్నిక్‌కు సంబంధించిన వివరాలు పట్టికలో రాయండి.

| పెద్దలు ఏం చేశారు? | పిల్లలు ఏం చేశారు? | ఏయే పదార్థాలు తిన్నారు? |
|---|---|---|
| | | |
| | | |

♦ **ప్రత్యేక అంశం : (పరిశీలన)**

✦ పిల్లలూ! ఈ బ్రెడ్ చూశారు కదా! ఎంత తాజాగా ఉందో? దీనిపై కొన్ని నీళ్ళు చల్లి తరగతిలో ఈ మూలాన డబ్బాలో ఉంచుతున్నాను. దీనిలో ఏమార్పులు వస్తాయో 4 రోజులపాటు పరిశీలిద్దాం!

**VI. ఇంటిపని :**

✦ మీ ఊర్లో సామూహిక భోజనాలు ఎప్పుడెప్పుడు జరుగుతాయి? వాటిలో ఏయే ఆహార పదార్థాలు వడ్డిస్తారో రాసుకొని రండి.

© SCERT not to be republished

# మన ఆహారం - మన ఆరోగ్యం

## ఉపశీర్షిక : మధ్యాహ్న భోజనం

## బోధనా ప్రణాళిక - 2

4వ తరగతి

**I. ఉపోద్ఘాతం :**

**1. పలకరింపు :** శుభోదయం పిల్లలూ! బావున్నారా?

**2. పునఃశ్చరణ ప్రశ్నలు :** నిన్న మనం ఆహారం - ఆరోగ్యం గురించి కొన్ని విషయాలు తెలుసుకున్నాం కదా!

- సామూహిక భోజనాల వల్ల ఉపయోగాలు చెప్పండి.
- ఇంటిపనిగా ఇచ్చిన అంశాన్ని అందరూ రాసుకొని వచ్చారా? మీ గ్రామంలో సామూహిక భోజనాలు ఎప్పుడెప్పుడు చేస్తారు? ఏఏ పదార్థాలు భుజిస్తారు?

**3. పాఠ్యాంశప్రకటన :** 'సామూహిక భోజనం' ఎప్పుడో, ఎక్కడో కాదు - ప్రతిరోజూ మన పాఠశాలలోనే జరుగుతుంది కదా! ఈరోజు 'మధ్యాహ్న భోజనం' గురించి చర్చిద్దాం!

(ఉపాధ్యాయుడు పాఠం పేరును నల్లబల్లపై రాయాలి)

**II. పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు గుర్తించుట :**

పిల్లలూ! 122 పేజీలోని చిత్రం నుండి 124వ పేజీలోని పట్టిక వరకు ఉన్న పాఠాన్ని చదవండి, మీకు అర్థంకాని పదాల కింద గీత గీయండి.

పిల్లలూ! అందరూ చదివారు కదా! ఇప్పుడు గీతగీచిన పదాలను ఒక్కొక్కరుగా చెప్పండి.

ఉదా : పోషకాహారం, సుప్రీంకోర్టు మొ॥నవి.

(పిల్లలు చెప్పిన పదాలను నల్లబల్లపై రాయాలి)

పిల్లలూ! ఇప్పుడు మీరు చెప్పిన పదాల గురించి చర్చిద్దామా!

(విద్యార్థులచే జట్లలో చర్చింపజేయాలి. అవసరమైతే ఉపాధ్యాయుడు వివరణ ఇవ్వాలి)

**ఉపాధ్యాయుడు పాఠం చదువుట :**

పిల్లలూ! ఇప్పుడు నేను ఈ పాఠాన్ని చదువుతాను మీరు మీ పాఠ్యపుస్తకాలలో చూడండి.

**III. భావనల అవగాహన - చర్చ :**

**1. మాట్లాడించడం!! :**

పిల్లలూ! మీరు పాఠంచదివారు కదా! అలాగే నేను చదివింది విన్నారు కదా! మీకు ఏం అర్థం అయిందో చెప్పండి.

(ఉపాధ్యాయుడు విద్యార్థులందరినీ మాట్లాడేలా చూడాలి.)

**2. ప్రశ్నించుట :**

పిల్లలూ! మీరు చదివిన పాఠం గురించి ఇంకా ఏమేమి తెలుసుకోవాలనుకొంటున్నారో ప్రశ్నించండి.

ఉదా॥ ఆహారం సరిగా తీసుకోకుంటే పాఠాలు ఎందుకు అర్థంకావు సార్!

© SCERT not to be republished

(విద్యార్థులు అడిగిన ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి)

### 3. పాఠ్యాంశ అవగాహన ప్రశ్నలు :

- ✦ చిత్రంలోని పిల్లలు ఏమి చేస్తున్నారు?
- ✦ మన పాఠశాలలో ఈరోజు మధ్యాహ్న భోజనంలో ఏమేమి వడ్డించారు?
- ✦ మధ్యాహ్నభోజనం పాఠశాలల్లో పెట్టడం వల్ల ఉపయోగాలు ఏవి?
- ✦ పిల్లలకు పౌష్టికాహారం ఎందుకు అవసరం?
- ✦ కొందరు పిల్లలు కూరగాయల ముక్కలు, ఆహారాన్ని పూర్తిగా తినకుండా పారేస్తారు. అలా చేయకుండా వారికి మీరెలా నచ్చజెపుతారు?
- ✦ మధ్యాహ్న భోజనం ఎలా ఉంటే బావుంటుంది?

(ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి)

**♦ చర్చ - ముగింపు ! :**

పిల్లలూ! నల్లబల్లపై రాసిన ప్రశ్నలను జట్లలో మీ మిత్రులతో చర్చించండి.

(విద్యార్థులు జట్లలో చర్చించిన తర్వాత ప్రతి ప్రశ్నపై మొత్తం తరగతిలో చర్చింపజేసి విద్యార్థులు చెప్పిన అంశాలలోని కీలక పదాలను నల్లబల్లపై రాసి అవసరమైన వివరణ ఇస్తూ ముగించాలి)

### 4. నైపుణ్యాలు అభ్యాసం చేయుట :

✦ పిల్లలూ! మన పాఠశాలలో గత వారంరోజుల్లో మధ్యాహ్న భోజనంలో ఏఏ ఆహార పదార్థాలు వడ్డించాలో పట్టికలో రాసి మీ మిత్రులతో, తరగతిలో చర్చించండి.

| రోజు | పాఠశాల మధ్యాహ్న భోజనంలో వడ్డించిన ఆహారం | ఇష్టమా? కాదా? | మీరు కోరుకునే ఆహారం |
|---|---|---|---|
| సోమవారం | | | |
| మంగళ | | | |
| బుధ | | | |
| గురు | | | |
| శుక్ర | | | |
| శని | | | |

పే.జి.నెం. 124లో పట్టికలోని ప్రశ్నలను తరగతిలో చర్చించండి.

### ప్రత్యేక అంశం : (పరిశీలన)

నిన్న మనం బ్రెడ్ ముక్కలపై నీళ్ళు చల్ల డబ్బాలో ఉంచాం కదా! దానిలో ఏమార్పులు వచ్చాయో ఒకసారి పరిశీలించండి.

## VI. ఇంటిపని :

మీ పెద్దలను వారు పిల్లలుగా ఉన్నప్పుడు ఏయే ఆహారపదార్థాలు తిన్నారో రాసుకుని రండి.

| పేరు | వారు తీసుకున్న ఆహారం |
|---|---|
| | |

©SCERT not to be republished

# మన ఆహారం - మన ఆరోగ్యం

## ఉపశీర్షిక : ఆరోగ్యపు అలవాట్లు

## బోధనా ప్రణాళిక - 3

4వ తరగతి

**I. ఉపోద్ఘాతం :**

**1. పలకరింపు :** శుభోదయం పిల్లలూ! బావున్నారా?

**2. పునఃశ్చరణ ప్రశ్నలు :** నిన్న మనం పాఠశాలలో మధ్యాహ్నభోజనం గురించి కొన్ని విషయాలు తెలుసుకున్నాం కదా!

- పిల్లలకు పౌష్టికాహారం ఎందుకు అవసరం?
- మధ్యాహ్నభోజనం పాఠశాలలో పెట్టడంవల్ల ఉపయోగం ఏది?

**3. పాఠ్యాంశప్రకటన :** నిన్న ఇంటిపని మీరు మీపెద్దలు వారి చిన్నతనంలో ఏమేమి తిన్నారో పట్టికలో రాసుకొని వచ్చారు కదా! వారి ఆహారపు అలవాట్లు మీ ఆహారపు అలవాట్ల వలెనే ఉన్నాయా?

ఈరోజు మనం 'ఆరోగ్యపు అలవాట్లు' గురించి తులుసుకుందాం.

(ఉపాధ్యాయుడు 'ఆరోగ్యపు అలవాట్లు' పాఠం పేరును నల్లబల్లపై రాయాలి)

**II. పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు గుర్తించుట :**

పిల్లలూ! 124 పేజీలోని 'ఆరోగ్యపు అలవాట్లు' పేరా నుండి 127వ పేజీలోని మొదటి పేరా వరకు ఉన్న పాఠాన్ని చదవండి, మీకు అర్థంకాని పదాల కింద గీత గీయండి.

పిల్లలూ! అందరూ చదివారు కదా! ఇప్పుడు గీతగీచిన పదాలను ఒక్కొక్కరుగా చెప్పండి.

ఉదా : ఆహార వృధా, సూక్ష్మజీవులు,

(పిల్లలు చెప్పిన పదాలను నల్లబల్లపై రాయాలి)

పిల్లలూ! ఇప్పుడు మీరు చెప్పిన పదాల గురించి చర్చిద్దామా!

(విద్యార్థులచే జట్లలో చర్చింపజేయాలి. అవసరమైతే ఉపాధ్యాయుడు వివరణ ఇవ్వాలి)

**ఉపాధ్యాయుడు పాఠం చదువుట :**

పిల్లలూ! ఇప్పుడు నేను ఈ పాఠాన్ని చదువుతాను మీరు మీ పాఠ్యపుస్తకాలలో చూడండి.

**III. భావనల అవగాహన - చర్చ :**

**1. మాట్లాడించడం!! :**

పిల్లలూ! మీరు పాఠం చదివారు కదా! అలాగే నేను చదివింది విన్నారు కదా! మీకు ఏం అర్థమైందో చెప్పండి.

(ఉపాధ్యాయుడు విద్యార్థులందరినీ మాట్లాడేలా చూడాలి.)

**2. ప్రశ్నించుట :**

పిల్లలూ! మీరు చదివిన పాఠం గురించి ఇంకా ఏం తెలుసుకోవాలనుకుంటున్నారో ప్రశ్నించండి.

© SCERT not to be republished

ఉదా :- ఆహారపదార్థాలు ఎందుకు చెడిపోతాయి సార్!

(విద్యార్థులు అడిగిన ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి)

**3. పాఠ్యాంశ అవగాహన ప్రశ్నలు :**

**కృత్యం 1 :** మనం మూడు రోజుల క్రితం బ్రెడ్‌ముక్కలపై నీరు చల్లి డబ్బాలో మూసి ఉంచాం కదా! దానిని ఇప్పుడు పరిశీలించండి.

- ✦ బ్రెడ్‌పై ఏ రంగు మచ్చలు ఏర్పడ్డాయి.
- ✦ బ్రెడ్ వాసనలో మార్పు వచ్చిందా? దాన్ని మనం తినగలమా?
- ✦ మీ ఇంట్లో పచ్చళ్ళు, కూరలకు ఇలా ఎప్పుడైనా బూజు పట్టిందా?
- ✦ ఇలా ఎందుకు జరుగుతుందో ఆలోచించండి.

**కృత్యం 2 :** పాఠంలోని 124 పేజీలోని బొమ్మను చూడండి.

- ✦ రోడ్డుపై ఏఏ ఆహార పదార్థాలను అమ్ముతారు? వాటిపై మూతలు లేకుంటే ఏమౌతుంది?
- ✦ ఆరోగ్యానికి హానిచేసే ఆహారపదార్థాలను గురించి చెప్పండి.

**కృత్యం 3 :** పాఠ్యపుస్తకంలోని 125 పేజీలోని "మీరు ఇవి పాటిస్తున్నారా?" బాక్స్‌లోని అంశాలను చదివి మీరు పాటిస్తే ( ✓ ) ఉంచండి,

(పిల్లలందరూ ✓ చేసిన తర్వాత మంచి ఆహారపు అలవాట్లను చర్చించండి)

© SCERT not to be republished

♦ **చర్చ - ముగింపు ! :**

పిల్లలూ! పై మూడు కృత్యాలను చేశారు కదా! వీటి ద్వారా మీరు గ్రహించిన విషయాలను చెప్పండి.
(విద్యార్థులు చెప్పిన అంశాలలోని కీలక పదాలను / భావనలను నల్లబల్లపై రాసి అవసరమైన వివరణ ఇస్తూ ముగించాలి)

**4. నైపుణ్యాలు అభ్యాసం చేయడం :**

మీరు బ్రెడ్ ముక్కను 3 రోజులూ పరిశీలించారు కదా! దానిలో వచ్చిన మార్పులను పట్టికలో రాయండి.

| మొదటిరోజు ఎలా ఉంది? | రెండవరోజు వచ్చిన మార్పు | మూడవరోజు వచ్చిన మార్పు |
|---|---|---|
| | | |

**VI. ఇంటిపని :**

పిల్లలూ! 126 పేజీలోని 'ఇలా చేయండి' అనే అంశాన్ని మీ ఇంటివద్ద నేడు, రేపు పరిశీలించండి.

# మన ఆహారం - మన ఆరోగ్యం

## ఉపశీర్షిక : ఆహార పదార్థాలు నిలువ ఉంచడం

## బోధనా ప్రణాళిక - 4

4వ తరగతి

**I. ఉపోద్ఘాతం :**

**1. పలకరింపు :** శుభోదయం పిల్లలూ! బావున్నారా?

**2. పునఃశ్చరణ ప్రశ్నలు :** నిన్న మనం 'ఆరోగ్యపు అలవాట్లు' గురించి ఆహార పదార్థాలు చెడిపోవడం గురించి తెలుసుకున్నాం కదా!

- ఆహార పదార్థాలు ఎందుకు పాడైపోతాయి?
- రోడ్డుపక్కన అమ్మే తినుబండారాలు ప్రమాదకరం ఎందుకు?

**3. పాఠ్యాంశప్రకటన :** నిన్న మనం తెలుసుకున్నట్లుగా ఆహార పదార్థాలు సరిగా భద్ర పర్చకపోతే త్వరగా పాడైపోతాయి కదా! ఈరోజు మనం "ఆహారపదార్థాలను నిలువ ఉంచడం" ఎలాగో తెలుసుకొందాం.

(ఉపాధ్యాయుడు పాఠం పేరును నల్లబల్లపై రాయాలి)

**II. పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు గుర్తించుట :**

పిల్లలూ! 127వ పేజీలోని "ఆహార పదార్థాలను నిలువ ఉంచడం" పేరా నుండి 129వ పేజీలోని మొదటి పేరా వరకు ఉన్న పాఠం చదవండి. మీకు అర్థంకాని పదాల కింద గీత గీయండి.

పిల్లలూ! అందరూ చదివారు కదా! ఇప్పుడు గీతగీచిన పదాలను ఒక్కొక్కరుగా చెప్పండి.

ఉదా : ఒరుగులు, జనతాఫ్రిజ్, సెంటీమీటర్లు, ఎలక్ట్రికల్ ఫ్రిజ్ మొ॥నవి.

(పిల్లలు చెప్పిన పదాలను నల్లబల్లపై రాయాలి)

పిల్లలూ! ఇప్పుడు మీరు చెప్పిన పదాల గురించి చర్చిద్దామా!

(విద్యార్థులచే జట్లలో చర్చింపజేయాలి. అవసరమైతే ఉపాధ్యాయుడు వివరణ ఇవ్వాలి)

**ఉపాధ్యాయుడు పాఠం చదువుట :**

పిల్లలూ! ఇప్పుడు నేను ఈ పాఠాన్ని చదువుతాను. మీరంతా పాఠ్యపుస్తకంలో చూడండి.

**III. భావన అవగాహన - చర్చ :**

**1. మాట్లాడించడం!! :**

పిల్లలూ! మీరు పాఠం చదివారు కదా! అలాగే నేను చదివింది విన్నారు కదా! మీకు ఏం అర్థమైందో చెప్పండి.

(ఉపాధ్యాయుడు పిల్లలందరూ మాట్లాడేలా చూడాలి.)

**2. ప్రశ్నించుట :**

పిల్లలూ! మీరు చదివిన పాఠం గురించి ఇంకా ఏం తెలుసుకోవాలనుకుంటున్నారో ప్రశ్నించండి.

© SCERT not to be republished

ఉదా : జనతాఫ్రిజ్ ఎలా తయారు చేస్తారో చెప్పండి సార్!
(విద్యార్థులు అడిగిన ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి.)

**3. పాఠ్యాంశ అవగాహన ప్రశ్నలు :**

**కృత్యం 1 :** జనతా ఫ్రిజ్‌ను తయారు చేద్దాం!

మట్టితొట్టెలు, ఇసుక, జనపనార సంచి మొ॥ పదార్థాలతో తక్కువ ఖర్చుతో ఫ్రిజ్‌ను తయారు చేద్దామా?

వస్తువులను సరిగా పిల్లలు అమర్చేలా చూడాలి.

ఈ అంశాలను చర్చించాలి.

- జనతా ఫ్రిజ్‌లో కూరగాయలు ఎందుకు తాజాగా ఉంటాయి?
- జనతా ఫ్రిజ్‌లో ఏమేమి నిల్వ చేయవచ్చు?
- మట్టితొట్టెల ఫ్రిజ్ - ఎలక్ట్రికల్ ఫ్రిజ్ ఈ రెండింట్లో సహజమైనది ఏది?

**కృత్యం 2 :** ఆహార పదార్థాలను సంవత్సరమంతా నిల్వ ఉంచేందుకు వాడే పద్ధతుల్ని చర్చించాలి.

- అప్పడాలు, వడియాలు ఎలా తయారు చేస్తారు?
- ఇంట్లో పచ్చళ్ళను ఎలా తయారు చేస్తారు?
- ఇండ్లలో నిల్వచేసి వాడుకొనే ఆహార పదార్థాల జాబితా రాయండి.

♦ **చర్చ - ముగింపు ! :**

పిల్లలూ! పై రెండు కృత్యాల చేయడం ద్వారా మీరు ఏ విషయాలను గ్రహించారో చెప్పండి.
(విద్యార్థులు చెప్పిన అంశాలలోని కీలక పదాలను / భావనలను నల్లబల్లపై రాసి అవసరమైన వివరణ ఇస్తూ ముగించాలి)

**4. నైపుణ్యాలు అభ్యాసం :**

'జనతా ఫ్రిజ్' బొమ్మను గీయండి. బాగాలను గుర్తించండి.

**VI. ఇంటిపని :**

నిన్న ఇంటి పనిగా ఇచ్చిన 'ఆహార పదార్థాలను' పరిశీలించి వాటిలో వచ్చిన మార్పులను నోటు పుస్తకంలో రాసుకుని రండి. వండిన పదార్థాలు తొందరగా పాడైనాయా? వండని పదార్థాలు తొందరగా పాడైనాయా? పరిశీలించండి. కారణాలు ఆలోచించండి.

© SCERT not to be republished

# మన ఆహారం - మన ఆరోగ్యం

## ఉపశీర్షిక : ఆహారం వృథా చేయడం

## బోధనా ప్రణాళిక - 5

**4వ తరగతి**

**I. ఉపోద్ఘాతం :**

**1. పలకరింపు :** శుభోదయం పిల్లలూ! బావున్నారా?

**2. పునఃశ్చరణ ప్రశ్నలు :** నిన్న మనం 'ఆహార పదార్థాలు నిలువ ఉంచడం' గురించి జనతాఫ్రిజ్ తయారు చేయడం గురించి తెలుసుకున్నాం కదా!

- ఆహార పదార్థాలను ఏఏ రూపాల్లో నిల్వ చేయవచ్చు?
- జనతాఫ్రిజ్ తయారు చేయడానికి ఏయే వస్తువులు అవసరం?

**3. పాఠ్యాంశప్రకటన :** ఆహారం ఎంతో విలువైనవి కదా! కొందరు ఆహారాన్ని వృథా చేస్తున్నారు. ఆహారవృథా ఎలా జరుగుతుందో ఈరోజు తెలుసుకొందాం!

(ఉపాధ్యాయుడు పాఠం పేరును నల్లబల్లపై రాయాలి)

**II. పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు గుర్తించుట :**

పిల్లలూ! 129వ పేజీలోని 'ఆహార వృథా చేయడం' నుండి 131 వపేజీలోని 'ఆలోచించండి' బాక్స్ వరకు ఉన్న పాఠం చదవండి. మీకు అర్థంకాని పదాల కింద గీత గీయండి.

పిల్లలూ! అందరూ చదివారు కదా! ఇప్పుడు గీతగీసిన పదాలను ఒక్కొక్కరుగా చెప్పండి.

ఉదా : వృథాచేయడం, భూకాలుష్యం మొ॥నవి.

(పిల్లలు చెప్పిన పదాలను నల్లబల్లపై రాయాలి)

పిల్లలూ! ఇప్పుడు మీరు చెప్పిన పదాల గురించి చర్చిద్దామా!

(విద్యార్థులచే జట్లలో చర్చింపజేయాలి. అవసరమైతే ఉపాధ్యాయుడు వివరణ ఇవ్వాలి)

**ఉపాధ్యాయుడు పాఠం చదువుట :**

పిల్లలూ! ఇప్పుడు నేను ఈ పాఠాన్ని చదువుతాను. మీరంతా పాఠ్యపుస్తకంలో చూడండి.

**III. భావనల అవగాహన - చర్చ :**

**1. మాట్లాడించడం!! :**

పిల్లలూ! మీరు పాఠం చదివారు కదా! అలాగే నేను చదివింది విన్నారు కదా! మీకు ఏం అర్థమైందో చెప్పండి.

(ఉపాధ్యాయుడు పిల్లలందరూ మాట్లాడేలా చూడాలి.)

**2. ప్రశ్నించుట :**

పిల్లలూ! మీరు చదివిన పాఠం గురించి ఇంకా ఏం తెలుసుకోవాలనుకుంటున్నారో ప్రశ్నించండి.

© SCERT not to be republished

(విద్యార్థులు అడిగిన ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి.)

**3. పాఠ్యాంశ అవగాహన ప్రశ్నలు :**

- ✦ చిత్రం చూడండి. ప్లేట్లలో ఏమి ఉంది?
- ✦ విందు భోజనాల్లో ఆహారాన్ని పారేయడంవల్ల కలిగే నష్టం ఏమిటి?
- ✦ విందుల్లో, వేడుకల్లో ఏయే ప్లాస్టిక్ సామాగ్రిని ఉపయోగిస్తున్నారు? వీటివల్ల కలిగే నష్టాలు ఏవి?
- ✦ ఆహారాన్ని వృథా చేయకుండా ఉండాలంటే ఏంచేయాలి?
- ✦ ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల బదులుగా ఏమి వాడితే బాగుంటుంది?

(ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి)

♦ **చర్చ - ముగింపు ! :**

పిల్లలూ! నల్లబల్లపై రాసిన ప్రశ్నలను జట్లలో మీ మిత్రులతో చర్చించండి.

(విద్యార్థులు జట్లలో చర్చించిన తర్వాత ప్రతి ప్రశ్నపై మొత్తం తరగతిలో చర్చింపజేసి విద్యార్థులు చెప్పిన అంశాలలోని కీలక పదాలను నల్లబల్లపై రాసి అవసరమైన వివరణ ఇస్తూ ముగించాలి)

**4. నైపుణ్యాలను అభ్యాసం చేయడం :**

ఆహార పదార్థాలను వృథా చేయకుండా ఉండడానికి కొన్ని నినాదాలు తయారుచేసి తరగతిలో ప్రదర్శించండి.

**VI. ఇంటిపని :**

మర్రి, మొదుగ ఆకులతో విస్తరాకులు ఎలా తయారు చేస్తారో మీ పెద్దలను అడిగి తెలుసుకొని నోటుబుక్‌లో రాసుకొని రండి.

© SCERT not to be republished

# మన ఆహారం - మన ఆరోగ్యం

## ఉపశీర్షిక : ఇళ్ళలో ఆహార పదార్థాల వృథా

## బోధనా ప్రణాళిక - 6

4వ తరగతి

**I. ఉపోద్ఘాతం :**

**1. పలకరింపు :** శుభోదయం పిల్లలూ! బావున్నారా?

**2. పునఃశ్చరణ ప్రశ్నలు :** నిన్న మనం 'ఆహార పదార్థాల వృథా' గురించి తెలుసుకున్నాం కదా!

- విందు - వినోదాల్లో ఆహార పదార్థాలు ఎలా వృథా అవుతున్నాయి? దీనివల్ల కలిగే నష్టమేమి?
- ప్లాస్టిక్ ప్లేట్లు - గ్లాసులు వాడడం వల్ల నష్టాలేవి? వీటికి ప్రత్యామ్నాయంగా ఏవి వాడవచ్చు?

**3. పాఠ్యాంశప్రకటన :** ఈరోజు మనం ఆహారం ఎలా లభిస్తుందో, ఇంట్లో ఆహారపదార్థాల వృథా ఎలా జరుగుతుందో తెలుసుకొందాం!

(ఉపాధ్యాయుడు పాఠం పేరును నల్లబల్లపై రాయాలి)

**II. పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు గుర్తించుట :**

పిల్లలూ! 131వ పేజీలోని 'ఇళ్ళలో ఆహారపదార్థాల వృథా' నుండి 133 వపేజీలోని పాఠం చివరి వరకు ఉన్న పాఠం చదవండి. మీకు అర్థంకాని పదాల కింద గీత గీయండి.

పిల్లలూ! అందరూ చదివారు కదా! ఇప్పుడు గీతగీచిన పదాలను ఒక్కొక్కరుగా చెప్పండి.

ఉదా : శ్రమ, ధాన్యం, శ్రామికులు మొ॥నవి.

(పిల్లలు చెప్పిన పదాలను నల్లబల్లపై రాయాలి)

పిల్లలూ! ఇప్పుడు మీరు చెప్పిన పదాల గురించి చర్చిద్దామా!

(విద్యార్థులచే జట్లలో చర్చింపజేయాలి. అవసరమైతే ఉపాధ్యాయుడు వివరణ ఇవ్వాలి)

**ఉపాధ్యాయుడు పాఠం చదువుట :**

పిల్లలూ! ఇప్పుడు నేను ఈ పాఠాన్ని చదువుతాను. మీరంతా పాఠ్యపుస్తకంలో చూడండి.

**III. భావనల అవగాహన - చర్చ :**

**1. మాట్లాడించడం!! :**

పిల్లలూ! మీరు పాఠం చదివారు కదా! అలాగే నేను చదివింది విన్నారు కదా! మీకు ఏం అర్థమైందో చెప్పండి.

(ఉపాధ్యాయుడు పిల్లలందరూ మాట్లాడేలా చూడాలి.)

**2. ప్రశ్నించుట :**

పిల్లలూ! మీరు చదివిన పాఠం గురించి ఇంకా ఏం తెలుసుకోవాలనుకుంటున్నారో ప్రశ్నించండి.

(విద్యార్థులు అడిగిన ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి.)

© SCERT not to be republished

### 3. పాఠ్యాంశ అవగాహన ప్రశ్నలు :

- మనం బియ్యం, పప్పులు, కూరగాయలు, పండ్లు, ఇతర ఆహారగింజలు ఎక్కడినుండి వస్తాయి?
- వీటిని పండించడంలో ఎవరెవరి శ్రమ దాగి ఉంది?
- ఆహార ధాన్యాలను రైతులు ఎలా నిల్వ చేస్తున్నారు?
- పురుగులు, ఎలుకల నుండి ధాన్యాన్ని ఎలా నిల్వ చేయవచ్చు?

(ప్రశ్నలను నల్లబల్లపై రాయాలి)

**♦ చర్చ - ముగింపు ! :**

పిల్లలూ! నల్లబల్లపై రాసిన ప్రశ్నలను జట్లలో మీ మిత్రులతో చర్చించండి.

(విద్యార్థులు జట్లలో చర్చించిన తర్వాత ప్రతి ప్రశ్నపై మొత్తం తరగతిలో చర్చింపజేసి విద్యార్థులు చెప్పిన అంశాలలోని కీలక పదాలను నల్లబల్లపై రాసి అవసరమైన వివరణ ఇస్తూ ముగించాలి)

### 4. నైపుణ్యాలను అభ్యాసం చేయడం :

వరి ధాన్యం పండించడానికి వివిధ దశలను వివరిస్తూ ఫ్లోచార్టు తయారు చేయండి.

## VI. ఇంటిపని :

ధాన్యం, పప్పులను నిల్వ చేయడానికి మీ పెద్దలు ఏయే పద్ధతులు అవలంబిస్తారో రాసుకొని రండి.

© SCERT not to be republished

# 3. మనం చెట్లను పెంచుదాం!

5వ తరగతి

**లక్ష్యాలు**

## I. విషయావగాహన :

- చెట్లు ఎందుకు పెంచాలో కారణాలు చెబుతారు.
- మొక్కలు పెరగడానికి కావలసిన అనుకూల పరిస్థితులు వివరిస్తారు.
- మొక్కలు నాటేప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తారు.
- ఏమొక్కలు ఎక్కడ నాటారో, ఎందుకు నాటారో కారణాలు చెబుతారు.
- చెట్లవల్ల కలిగే ప్రయోజనాలు వివరిస్తారు.
- మొక్కల రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరిస్తారు.
- రసాయనిక ఎరువులు, పురుగుమందులు ఎందుకు వాడకూడదో కారణాలు చెబుతారు.
- కల్తీ కూరగాయలు తినడం వల్ల వచ్చే వ్యాధులకు ఉదాహరణలిస్తారు.
- పెరట్లో కూరగాయలు పెంచడం యొక్క ప్రాధాన్యతను వివరిస్తారు.
- కూరగాయలు విషపూరితంగా ఎందుకు మారుతున్నాయో కారణాలు చెబుతారు.

## II. ప్రశ్నించడం – పరికల్పనలు చేయడం :

- మొక్కలు పెరగడానికి కావలసిన అనుకూల పరిస్థితులు, మొక్కలు నాటే ప్రదేశాలు, కౌన్సిల్‌ఫర్ గ్రీన్ రెవల్యూషన్‌లపై పలు ప్రశ్నలు అడుగుతారు.
- మొక్కలకు కాంతి, నీరు, సారవంతమైన నేల వంటి అనుకూల పరిస్థితులు లభించకపోతే ఏం జరుగుతుందో పరికల్పనలు చేస్తారు.
- మొక్కలు నాటేప్పుడు, మరియు మొక్కల రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకపోతే ఏమవుతుందో పరికల్పన చేస్తారు.
- కూరగాయలు విషపూరితంగా ఎందుకు మారుతున్నాయో పరికల్పన చేస్తారు.

## III. ప్రయోగాలు – క్షేత్ర పరిశీలనలు

- మొక్కలు పెరుగుటకు, కాంతి, నీరు, సారవంతమైన నేల అవసరం అని తెలుసుకోవడానికి ప్రయోగాలు చేస్తారు.
- స్థానికంగా తోటలు / వనాలు / అడవులను సందర్శిస్తారు. అక్కడ ఉండే వృక్షాల జాబితా తయారు చేస్తారు.

© SCERT not to be republished

**IV. సమాచార నైపుణ్యాలు - ప్రాజెక్టుపనులు :**

- స్థానికంగా మొక్కలను ఇచ్చేనర్సరీలకు సంబంధించిన సమాచారం సేకరించి బులెటిన్ బోర్డులో ప్రదర్శిస్తారు.
- తను పెరటితోటలో కూరగాయలు పండించడం అనే ప్రాజెక్టును నిర్వహిస్తారు. నివేదికలు తయారుచేస్తారు.
- వివిధ వృత్తుల వారి చిత్రాలను, వారు చేసే వస్తువుల చిత్రాలను సేకరించి ఆల్బమ్ తయారు చేస్తారు.

**V. పలునైపుణ్యాలు, బొమ్మలు గీయడం, నమూనాలు తయారు చేయడం ద్వారా భావప్రసారం :**

- మొక్కలు పెరగడానికి కావలసిన అనుకూల పరిస్థితుల ప్రయోగాలకు సంబంధించిన బొమ్మలు గీస్తారు.
- పచ్చదనం, హరితవనం కార్యక్రమాన్ని తమ పాఠశాలలో అమలు చేయడానికి Block Diagrame వేస్తారు.

**VI. ప్రశంస, విలువలు జీవవైవిధ్యం పట్ల అవగాహన కల్గిఉండటం :**

- విద్యార్థులు తమ పాఠశాలల్లో, ఇంటిదగ్గర మొక్కలు పెంచుతారు.
- పర్యావరణ ప్రతిజ్ఞ భావనను అర్థం చేసుకుంటారు.
- పర్యావరణం పరిరక్షణ కార్యక్రమంలో పాల్గొంటారు.
- పెరట్లో మొక్కలు పెంచడం ద్వారా కలిగేలాభాన్ని ఇతరులకు తెలియజేస్తారు.
- మొక్కలు పెంపకం గురించి నినాదాలు తయారు చేస్తారు.

© SCERT not to be republished

# మనం చెట్లను పెంచుదాం!


## బోధనా ప్రణాళిక -1

5వ తరగతి

**I. ఉపోద్ఘాతం :**

**1. పలకరింపు :** గుడ్ మార్నింగ్ పిల్లలూ! మనం నిన్నటి వరకు వ్యవసాయం – పంటలు పాఠం నేర్చుకున్నాం కదా! ఈరోజు మనం కొత్త పాఠం నేర్చుకుందాం.

**2. మైండ్‌మ్యాపింగ్ :** పిల్లలూ! చెట్లను గురించి మీకు తెలిసిన విషయాలు చెప్పండి.




(ఉపాధ్యాయుడు పైన సూచించిన విధంగా బోర్డుపై విద్యార్థులు చెప్పిన అంశాలను రాయాలి.)

**3. పాఠ్యాంశప్రకటన :** చెట్ల గురించి చాలా విషయాలు చెప్పారు కదా! ఈరోజు "మనం చెట్లను పెంచుదాం" పాఠాన్ని నేర్చుకుందాం.

(ఉపాధ్యాయుడు పాఠం పేరును నల్లబల్లపై రాయాలి)

© SCERT not to be republished

**II. పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు గుర్తించుట :**

పిల్లలూ! ఇపుడు పేజి.నెం.26లోని పాఠం చదవండి. మీకు అర్థంకాని పదాల కింద గీత గీయండి.

ఉదా : 1. భూగర్భజలాలు 2. ప్రకృతి 3. విస్తీర్ణం మొ॥నవి.

పిల్లలూ! అందరూ చదివారు కదా! ఇప్పుడు గీతగీచిన పదాలను ఒక్కొక్కరుగా చెప్పండి.

(పిల్లలు చెప్పిన పదాలను నల్లబల్లపై రాయాలి)

పిల్లలూ! ఇప్పుడు మీరు చెప్పిన పదాల గురించి చర్చిద్దామా!

(విద్యార్థులచే జట్లలో చర్చింపజేయాలి. అవసరమైతే ఉపాధ్యాయుడు వివరణ ఇవ్వాలి)

**ఉపాధ్యాయుడు పాఠం చదువుట :**

పిల్లలూ! ఇప్పుడు నేను ఈ పాఠ్యాంశాన్ని చదువుతాను. మీరంతా పాఠ్యపుస్తకంలో చూడండి.

## III. భావన అవగాహన - చర్చ :

### 1. మాట్లాడించడం!! :

పిల్లలూ! మీరు పాఠం చదివారు కదా! అలాగే నేను చదివింది విన్నారు కదా! మీకు ఏం అర్థమైందో చెప్పండి.

(ఉపాధ్యాయుడు పిల్లలందరూ మాట్లాడేలా చూడాలి.)

### 2. ప్రశ్నించుట :

పిల్లలూ! మీరు చదివిన పాఠం గురించి ఇంకా ఏం తెలుసుకోవాలనుకుంటున్నారో ప్రశ్నించండి.

(విద్యార్థులు అడిగిన ప్రశ్నలను ఉపాధ్యాయుడు నల్లబల్లపై రాయాలి.)

### 3. పాఠ్యాంశ అవగాహన ప్రశ్నలు :

పిల్లలూ మీ పాఠ్యపుస్తకంలోని పేజి.నెం.26లోని చిత్రాన్ని పరిశీలించండి. నేను అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.

(చిత్రం కింద ఇవ్వబడిన ప్రశ్నల్ని అడుగుతూ విద్యార్థులచే సమాధానాలు రాబట్టాలి)

పిల్లలూ చిత్రం ద్వారా సమాధానాలు చాలా బాగా చెప్పారు ఇప్పుడు నల్లబల్లపై ప్రశ్నలు రాస్తాను సమాధానాలు చెప్పండి.


(విద్యార్థులు అడిగిన ప్రశ్నలతోపాటు రాయాలి)

**ఉదా॥**

- ✦ అడవిలో ఏముంటాయి?
- ✦ చెట్లు నరికివేయడంవల్ల ఏమవుతుంది?
- ✦ ప్రకృతిని ఏవిధంగా రక్షించుకోవాలి.

**♦ చర్చ - ముగింపు ! :**

ఉపాధ్యాయుడు ఒక్కొక్క ప్రశ్నను విద్యార్థులచే జట్లలో పూర్తి తరగతిలో చర్చింపజేసి అవగాహన కల్పించాలి.




(ఉపాధ్యాయుడు ప్రశ్నను బోర్డుపై పైవిధంగా రాసి విద్యార్థులు చెప్పిన సమాధానాలలోని కీలకపదాలు రాయాలి. ఈ విధంగా అన్నీ ప్రశ్నల సమాధానాలు రాబట్టి ఉపాధ్యాయుడు అవసరమైన వివరణ ఇస్తూ ముగించాలి.)

### 4. నైపుణ్యాలు అభ్యాసం చేయుట :

**పట <u>నైపుణ్యాల</u> :-** మీరు నచ్చిన చెట్టు బొమ్మనువేసి చెట్లను నరకవద్దు అనేభావం వచ్చేలా ఒక నినాదం / సూక్తి రాయండి.

## VI. ఇంటిపని :

మీ గ్రామంలో ఎవరెవరి ఇంట్లో మొక్కలు పెంచుతున్నారో రాసుకుని అందరికన్నా ఎక్కువ మొక్కలు ఎవరు పెంచుతున్నారో చెప్పండి.

©SCERT not to be republished

# మనం చెట్లను పెంచుదాం!

## బోధనా ప్రణాళిక -2

5వ తరగతి

**I. ఉపోద్ఘాతం :**

**1. పలకరింపు :** గుడ్ మార్నింగ్ పిల్లలూ! నిన్నటి పాఠంలో మనం చెట్లను కాపాడుకోవాలని తెలుసుకున్నాం కదా! ఈరోజు మనం కొత్త పాఠం నేర్చుకుందాం.

**2. పునశ్చరణ ప్రశ్నలు :** పిల్లలూ! ఇప్పుడు మీరు కొన్ని ప్రశ్నలు అడుగుతాను సమాధానాలు చెప్పండి.

1. అడవుల విస్తీర్ణం తగ్గడంవల్ల ఏఏ మార్పులు వస్తాయి?
2. చెట్లవల్ల మనకు ఉపయోగం ఏమిటి?
3. భూమి మీద జీవజాలం మనుగడ కొరకు ఏఏ జాగ్రత్తలు తీసుకోవాలి?
4. చెట్లను ఎందుకు నరకకూడదు?

**3. పాఠ్యాంశప్రకటన :** పిల్లలూ సమాధానాలు బాగా చెప్పారు, ఇప్పుడు మనం "చెట్లు పెరగడానికి అనుకూల పరిస్థితులు" గురించి తెలుసుకుందాం.

(ఉపాధ్యాయుడు పాఠం పేరును నల్లబల్లపై రాయాలి)

© SCERT not to be republished

**II. పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు గుర్తించుట :**

పిల్లలూ! ఇపుడు మీ పాఠ్యపుస్తకం తెరచి పేజి.నెం.27 నుండి 28 వరకు చదవండి. తెలియని పదాల కింద గీత గీయండి.

ఉదా : 1. ఆరుబయట 2.సారవంతమైన 3. సేంద్రీయ మొ॥నవి.

పిల్లలూ! అందరూ చదివారు కదా! ఇప్పుడు గీతగీచిన పదాలను ఒక్కొక్కరుగా చెప్పండి.

(విద్యార్థులు చెప్పిన పదాలను నల్లబల్లపై రాయాలి)

పిల్లలూ! ఇప్పుడు మీరు చెప్పిన పదాల గురించి చర్చిద్దామా!

(ఉపాధ్యాయుడు పదాలను జట్లలో గాని, పూర్తి తరగతిలో గాని, చర్చిస్తూ అవసరమైన సూచనలు ఇస్తూ ముగించాలి)

**ఉపాధ్యాయుడు పాఠం చదువుట :**

పిల్లలూ! ఇప్పుడు నేను ఈ పాఠ్యాంశాన్ని చదువుతాను. మీరంతా పాఠ్యపుస్తకంలో చూడండి.

**III. భావన అవగాహన - చర్చ :**

**1. మాట్లాడించడం!! :**

పిల్లలూ! మీరు పాఠం చదివారు కదా! అలాగే నేను చదివింది విన్నారు కదా! మీకు ఏం అర్థమైందో చెప్పండి.

(ఉపాధ్యాయుడు అందరు విద్యార్థులు మాట్లాడేలా చూడాలి.)

**2. ప్రశ్నించుట :**

పిల్లలూ! మీరు చదివిన పాఠం గురించి ఇంకా ఏం తెలుసుకోవాలనుకుంటున్నారో ప్రశ్నించండి.

(విద్యార్థులు అడిగిన ప్రశ్నలను ఉపాధ్యాయుడు నల్లబల్లపై రాయాలి.)

**3. ప్రాజెక్టు నిర్వహణ :**

(పేజి నెం. 27,28లో ఉన్న కృత్యం 3.2, 3.3 & 3.4 లను ప్రాజెక్టులుగా నిర్వహించాలి, తరగతిని 3 జట్లుగా చేసి ఒక్కజట్టుకు ఒక ప్రాజెక్టును కేటాయించాలి. పిల్లల పరిశీలనలను, వారం రోజులపాటు ప్రతీరోజూ ఉపాధ్యాయుడు పరిశీలించాలి)

**1. కృత్య 3.2 :**

✦ పిల్లలూ 27వ పేజీలోని మొదటి కృత్యాన్ని చదవండి.

ఉపాధ్యాయుడు కింది ప్రశ్నలు నల్లబల్లపై రాసి పూర్తితరగతిలో చర్చించాలి.

1. కృత్యం చేయడానికి ఏమేమి అవసరం?
2. కుండీలలోని మొక్కలను ఏఏ పరిస్థితుల్లో దించాలి?
3. ఈ కృత్యం ద్వారా ఏం తెలుస్తుంది?
4. పరిశీలన నమోదు పట్టికలో ఏఏ అంశాలున్నాయి?
5. పట్టికలో ఏ పరిశీలనాంశాలు నమోదు చేయాలి?
6. కృత్యాన్ని ఎన్ని రోజులు పరిశీలించాలి?

**2. కృత్య 3.3 :**

✦ పిల్లలూ 27వ పేజీలోని 3.3 కృత్యాన్ని చదవండి.

ఉపాధ్యాయుడు కింది ప్రశ్నలు నల్లబల్లపై రాసి పూర్తితరగతిలో చర్చించాలి.

1. కృత్యం చేయడానికి ఏమేమి అవసరం?
2. కుండీలలోని మొక్కలను ఏఏ పరిస్థితుల్లో దించాలి?
3. సేంద్రీయ ఎరువు అంటే ఏమిటి?
4. పరిశీలన నమోదు పట్టికలో ఏఏ అంశాలున్నాయి?
5. పట్టికలో ఏ పరిశీలనాంశాలు నమోదు చేయాలి?
6. కృత్యాన్ని ఎన్ని రోజులు పరిశీలించాలి?

**3. కృత్య 3.4 :**

✦ పిల్లలూ 28వ పేజీలోని 3.4 కృత్యాన్ని చదవండి.

ఉపాధ్యాయుడు కింది ప్రశ్నలు నల్లబల్లపై రాసి పూర్తితరగతిలో చర్చించాలి.

© SCERT not to be republished

1. కృత్యం చేయడానికి ఏమేమి అవసరం?

2. ఎటువంటి మొక్కలను ఎన్నుకోవాలి?

3. పరిశీలన నమోదు పట్టికలో ఏఏ అంశాలున్నాయి?

4. పట్టికలో ఏ పరిశీలనాంశాలు నమోదు చేయాలి?

5. కృత్యాన్ని ఎన్ని రోజులు పరిశీలించాలి?

♦ **చర్చ – ముగింపు ! :**

ఉపాధ్యాయుడు, విద్యార్థులు అడిగిన ప్రశ్నలతోపాటు, తను సిద్ధంచేసుకున్న ప్రశ్నలను నల్లబల్లపై రాసి వాటిని పూర్తి తరగతిలో చర్చించి, అవసరమైన వాటికి వివరణ ఇస్తూ ముగించాలి.

(వారం రోజుల తర్వాత పిల్లలు తయారు చేసిన నివేదికల ఆధారంగా ఉపాధ్యాయుడు తన సిద్ధం చేసుకున్న ప్రశ్నలద్వారా మొత్తం తరగతిలో చర్చించాలి)

**ఉదా॥ కృత్యం– 1 :** చర్చించాల్సిన ప్రశ్నలు

1. వెలుతురు రానిగదిలో ఉంచిన మొక్కలో ఎటువంటి మార్పులు వచ్చాయి?

2. వెలుతురులో వుంచిన మొక్కలో ఎటువంటి మార్పులు వచ్చాయి?

3. ఏ మొక్క ఆరోగ్యంగా ఉంది? ఎందుకు?

4. ఏమొక్క ఎత్తులో పెరుగుదల ఉంది?

5. ఈ కృత్యం చేయడంద్వారా మీరేం తెలుసుకున్నారు?

**ఉదా॥ కృత్యం– 2 :** చర్చించాల్సిన ప్రశ్నలు

1. మామూలు మట్టితో నింపిన కుండిలోని మొక్కలో ఎటువంటి మార్పులు వచ్చాయి?

2. సేంద్రీయ ఎరువుతో నింపిన కుండిలోని మొక్కలో ఎటువంటిమార్పులు వచ్చాయి?

3. ఏ మొక్క ఆరోగ్యంగా పెరిగింది? ఎందుకు?

4. ఈ కృత్యం చేయడం ద్వారా మీరేం తెలుసుకున్నారు?

**ఉదా॥ కృత్యం– 3 :** చర్చించాల్సిన ప్రశ్నలు

1. ప్రతిరోజూ నీరు పోసిన మొక్కలో ఎటువంటిమార్పులు వచ్చాయి?

2. నీరు పోయని మొక్కలో ఎటువంటి మార్పులు పరిశీలించారు?

3. ఏమొక్క ఆరోగ్యంగా పెరిగింది? ఎందుకు?

4. ఈకృత్యం చేయడం ద్వారా మీరేం తెలుసుకున్నారు?

**4. నైపుణ్యాలు అభ్యాసం చేయుట :**

విద్యార్థులు తమ పరిశీలనలు పట్టికలో నమోదు చేయడం.

## VI. ఇంటిపని :

పిల్లలు ప్రాజెక్టులు ఇంటిదగ్గర నిర్వహించండి.

© SCERT not to be republished

# మనం చెట్లను పెంచుదాం!


## బోధనా ప్రణాళిక-3

**5వ తరగతి**

### I. ఉపోద్ఘాతం :

**1. పలకరింపు :** గుడ్ మార్నింగ్ పిల్లలూ! మనం క్రితం తరగతిలో 'మొక్కలు పెరగడానికి కావలసిన పరిస్థితుల' కు సంబంధించిన ప్రయోగాల విధానం గురించి తెలుసుకున్నాం కదా! ఈరోజు మనం కొత్త పాఠం నేర్చుకుందాం.

**2. మైండ్‌మ్యాపింగ్ :** పిల్లలూ! చెట్లను / మొక్కల పెంపకం గురించి మీకు తెలిసిన విషయాలు చెప్పండి.




(ఉపాధ్యాయుడు పైన సూచించిన విధంగా బోర్డుపై విద్యార్థులు చెప్పిన అంశాలను రాయాలి.)

**3. పాఠ్యాంశప్రకటన :** చాలా బాగా చెప్పారు. ఈరోజు "మొక్కల పెంపకం" గురించి తెలుసుకుందాం.

(ఉపాధ్యాయుడు పాఠం పేరును నల్లబల్లపై రాయాలి)

### II. పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు గుర్తించుట :

పిల్లలూ! ఇపుడు పేజి.నెం.28 నుండి 30 వరకు ఉన్న పాఠం చదవండి. మీకు అర్థంకాని పదాల కింద గీత గీయండి.

ఉదా : 1. ఉత్పత్తి దారులు 2.కాలుష్యం 3. నాణ్యత మొ॥నవి.

పిల్లలూ! అందరూ చదివారు కదా! ఇప్పుడు గీతగీసిన పదాలను ఒక్కొక్కరు చెప్పండి.

(పిల్లలు చెప్పిన పదాలను నల్లబల్లపై రాయాలి)

పిల్లలూ! ఇప్పుడు మీరు చెప్పిన పదాల గురించి చర్చిద్దామా!

(విద్యార్థులచే జట్లలో చర్చింపజేయాలి. అవసరమైతే ఉపాధ్యాయుడు వివరణ ఇవ్వాలి)

**ఉపాధ్యాయుడు పాఠం చదువుట :**

పిల్లలూ! ఇప్పుడు నేను ఈ పాఠ్యాంశాన్ని చదువుతాను. మీరంతా పాఠ్యపుస్తకంలో చూడండి.

### III. భావన అవగాహన - చర్చ :

**1. మాట్లాడించడం!! :**

పిల్లలూ! మీరు పాఠం చదివారు కదా! అలాగే నేను చదివింది విన్నారు కదా! మీకు ఏం అర్థమైందో చెప్పండి.

©SCERT not to be republished

**2. ప్రశ్నించుట :**

పిల్లలూ! మీరు చదివిన పాఠం గురించి మీరు ఇంకా ఏం తెలుసుకోవాలనుకుంటున్నారో ప్రశ్నించండి.

(విద్యార్థులు అడిగిన ప్రశ్నలను ఉపాధ్యాయుడు నల్లబల్లపై రాయాలి.)

**3. పాఠ్యాంశ అవగాహన ప్రశ్నలు :**

- ఏయే మొక్కలు ఎక్కడ పెంచాలి?
- మొక్కలు నాటేప్పుడు ఏఏ జాగ్రత్తలు తీసుకోవాలి?
- చెట్లవల్ల కలిగే ప్రయోజనాలు ఏవి?
- మొక్కల రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలేవి?

(ఉపాధ్యాయుడు ప్రశ్నలను విద్యార్థులు అడిగిన ప్రశ్నలతో పాటుగా నల్లబల్లపై రాయాలి)

**♦ చర్చ – ముగింపు ! :**

పిల్లలు నల్లబల్లపై రాసిన ప్రశ్నలను జట్లలో చర్చించండి.

(విద్యార్థులు జట్లలో చర్చించిన తర్వాత పూర్తితరగతిలో ప్రతిప్రశ్నపై చర్చింపజేసి విద్యార్థులు చెప్పిన సమాధానాలలోని కీలక పదాలు నల్లబల్లపైరాసి అవసరమైన వివరణ ఇస్తూ ముగించాలి.

© SCERT not to be republished

**4. నైపుణ్యాలు అభ్యాసం చేయుట :**

**సమాచార సేకరణ :–** పిల్లలూ పేజి.నెం. 29లోని "3.5.1, ఏమొక్కలు ఎక్కడ నాటాలి" బాక్స్‌లో ఇచ్చిన సమాచారం ఆధారంగా క్రిందిపట్టికలో రాయండి.

| ఇంటి ఆవరణలో పెంచుకునే మొక్కలు | రోడ్లకిరువైపులా నాటే మొక్కలు | టెర్రస్ లేదా బాల్కనీలో పెంచే మొక్కలు |
|---|---|---|
| | | |

**VI. ఇంటిపని :**

మీ పెద్దల ద్వారా మొక్కలు పెంచడానికి ఏఏ జాగ్రత్తలు వారు తీసుకుంటున్నారో తెలుసుకుని నోటుబుక్స్‌లో రాసుకొనిరండి.

# మనం చెట్లను పెంచుదాం!

## బోధనా ప్రణాళిక -4

5వ తరగతి

### I. ఉపోద్ఘాతం :

**1. పలకరింపు :** గుడ్ మార్నింగ్ పిల్లలూ! మనం నిన్నటి తరగతిలో "మొక్కల పెంపకం" గురించి తెలుసుకున్నాం కదా! ఈరోజు మనం కొత్త పాఠం నేర్చుకుందాం.

**2. మైండ్‌మ్యాపింగ్ :** పిల్లలూ! ఇప్పుడు మీరు కొన్ని ప్రశ్నలు అడుగుతాను సమాధానాలు చెప్పండి.

1. మొక్కలు నాటేటప్పుడు ఏఏ జాగ్రత్తలు తీసుకోవాలి?
2. పార్కుల్లో ఎలాంటి మొక్కలు పెంచవచ్చు?
3. నీడనిచ్చే చెట్లు ఏవి?
4. మొక్కల రక్షణకు ఏఏ జాగ్రత్తలు తీసుకోవాలి?

**3. పాఠ్యాంశప్రకటన :** పిల్లలూ సమాధానాలు బాగా చెప్పారు, ఇప్పుడు మనం "కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్" గురించి తెలుసుకుందాం.

(ఉపాధ్యాయుడు పాఠం పేరును నల్లబల్లపై రాయాలి)

© SCERT not to be republished

### II. పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు గుర్తించుట :

పిల్లలూ! పేజి.నెం.31 నుండి 33 వరకు ఉన్న పాఠం చదవండి. మీకు అర్థంకాని పదాల కింద గీత గీయండి.

ఉదా : 1. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ 2.వన ప్రేరణ ఉద్యమం 3.విచక్షణా రహితంగా 4. పర్యావరణం మొ॥నవి.

పిల్లలూ! అందరూ చదివారు కదా! ఇప్పుడు గీతగీచిన పదాలను ఒక్కొక్కరుగా చెప్పండి.

(విద్యార్థులు చెప్పిన పదాలను నల్లబల్లపై రాయాలి)

పిల్లలూ! ఇప్పుడు మీరు చెప్పిన పదాల గురించి చర్చిద్దామా?

(విద్యార్థులచే జట్లలో చర్చింపజేయాలి, ఉపాధ్యాయుడు క్లుప్తంగా వివరణ ఇవ్వాలి)

**ఉపాధ్యాయుడు పాఠం చదువుట :**

పిల్లలూ! ఇప్పుడు నేను ఈ పాఠ్యాంశాన్ని చదువుతాను. మీరంతా పాఠ్యపుస్తకంలో చూడండి.

### III. భావన అవగాహన - చర్చ :

**1. మాట్లాడించడం!! :**

పిల్లలూ! మీరు పాఠం చదివారు కదా! అలాగే నేను చదివింది విన్నారు కదా! మీకు ఏం అర్థమైందో చెప్పండి.

(ఉపాధ్యాయుడు అందరు విద్యార్థులు మాట్లాడేలా ప్రోత్సహించాలి.)

**2. ప్రశ్నించుట :**

పిల్లలూ! మీరు చదివిన పాఠం గురించి ఇంకా ఏం తెలుసుకోవాలనుకుంటున్నారో ప్రశ్నించండి.

(విద్యార్థులు అడిగిన ప్రశ్నలను ఉపాధ్యాయుడు నల్లబల్లపై రాయాలి.)

3. **పాఠ్యాంశ అవగాహన ప్రశ్నలు :**

1. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వారు చేపట్టే పనులు ఏవి?
2. వనప్రేరణ ఉద్యమం ద్వారా ఏఏ పనులు చేస్తున్నారు?
3. పర్యావరణాన్ని కాపాడటానికి ఏఏ సంస్థలు కృషి చేస్తున్నాయి?
4. నేషనల్‌గ్రీన్ కోర్ సంస్థ లక్ష్యాలు ఏమిటి?
5. వ్యర్థ పదార్థాల సమస్యను ఏవిధంగా పరిష్కరించారు?

(పాఠ్యాంశ అవగాహన ప్రశ్నలను ఉపాధ్యాయుడు విద్యార్థులు అడిగిన ప్రశ్నలతో పాటుగా నల్లబల్లపై రాయలి)

♦ **చర్చ – ముగింపు ! :**

పిల్లలు ఇప్పుడు నల్లబల్లపై రాసిన ప్రశ్నలకు జట్లలో చర్చించండి.

(పిల్లలు జట్లలో చర్చించిన తర్వాత ఒక్కొక్క ప్రశ్ననూ పూర్తి తరగతిగదిలో చర్చించి విద్యార్థులు చెప్పిన సమాధానాలలోని కీలకపదాలు నల్లబల్లపై రాయాలి. అవసరమైన వాటికి వివరణ ఇస్తూ ఉపాధ్యాయుడు ముగించాలి.)

**4. నైపుణ్యాలు అభ్యాసం చేయుట :**

మొక్కలు నాటి సంరక్షించడంలో కృషిచేస్తున్న వివిధ స్వచ్ఛంద సంస్థలు అవిచేస్తున్న పనులను పట్టికలో రాయండి.

| స్వచ్ఛంధ సంస్థ పేరు | నిర్వహిస్తున్న పనులు |
|---|---|
| | |

**VI. ఇంటిపని :**

కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వారు చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను వార్తాపత్రికల్లో సేకరించి నోటుపుస్తకంలో అతికించండి.

© SCERT not to be republished

# మనం చెట్లను పెంచుదాం!

## బోధనా ప్రణాళిక - 5

5వ తరగతి

**I. ఉపోద్ఘాతం :**

**1. పలకరింపు :** గుడ్ మార్నింగ్ పిల్లలూ! మనం నిన్నటి తరగతిలో "కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్" గురించి తెలుసుకున్నాం కదా! ఈరోజు మనం కొత్త పాఠం నేర్చుకుందాం.

**2. పునశ్చరణ ప్రశ్నలు :** పిల్లలూ! ఇప్పుడు మీరు కొన్ని ప్రశ్నలు అడుగుతాను సమాధానాలు చెప్పండి.

1. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వారు నిర్వహించే కార్యక్రమాలు ఏవి?
2. వన ప్రేరణ ఉద్యమం ఏఏ జిల్లాల్లో నిర్వహించారు?
3. నేషనల్ గ్రీన్ కోర్ లక్ష్యాలు ఏవి?

**3. పాఠ్యాంశప్రకటన :** పిల్లలూ సమాధానాలు బాగా చెప్పారు, ఇప్పుడు మనం "పెరట్లో కూరగాయలు" గురించి తెలుసుకుందాం.

(ఉపాధ్యాయుడు పాఠం పేరును నల్లబల్లపై రాయాలి)

**II. పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు గుర్తించుట :**

పిల్లలూ! పేజి.నెం.33 నుండి 34 లోని "పెరట్లో కూరగాయలు" కు సంబంధించిన పాఠ్యాంశాన్ని చదవండి. మీకు అర్థంకాని పదాల కింద గీత గీయండి.

ఉదా : 1. కల్తీ 2.మార్కెట్ 3.ఉమ్మడికుటుంబం మొ॥నవి.

పిల్లలూ! అందరూ చదివారు కదా! ఇప్పుడు గీతగీచిన పదాలను ఒక్కొక్కరుగా చెప్పండి.

(విద్యార్థులు చెప్పిన పదాలను నల్లబల్లపై రాయాలి)

పిల్లలూ! ఇప్పుడు మీరు చెప్పిన పదాల గురించి చర్చిద్దామా?

(విద్యార్థులచే జట్లలో చర్చింపజేయాలి, ఉపాధ్యాయుడు క్లుప్తంగా వివరణ ఇవ్వాలి)

**ఉపాధ్యాయుడు పాఠం చదువుట :**

పిల్లలూ! ఇప్పుడు నేను ఈ పాఠ్యాంశాన్ని చదువుతాను. మీరంతా పాఠ్యపుస్తకంలో చూడండి.

**III. భావన అవగాహన - చర్చ :**

**1. మాట్లాడించడం!! :**

పిల్లలూ! మీరు పాఠం చదివారు కదా! అలాగే నేను చదివింది విన్నారు కదా! మీకు ఏం అర్థమైందో చెప్పండి.

(ఉపాధ్యాయుడు అందరు పిల్లలు మాట్లాడేటట్లు ప్రోత్సహించాలి.)

© SCERT not to be republished

**2. ప్రశ్నించుట :**

పిల్లలూ! మీరు చదివిన పాఠం గురించి ఇంకా ఏం తెలుసుకోవాలనుకుంటున్నారో ప్రశ్నించండి.

(విద్యార్థులు అడిగిన ప్రశ్నలను ఉపాధ్యాయుడు నల్లబల్లపై రాయాలి.)

**3. పాఠ్యాంశ అవగాహన ప్రశ్నలు :**

1. కూరగాయలు విషపూరితంగా ఎందుకుమారతాయి?
2. కల్తీకూరగాయలు తినడంవల్ల ఏవ్యాధులు వస్తాయి?
3. ప్రతిఒక్కరు కూరగాయలకొరకు మార్కెట్‌పై ఎందుకు ఆధారపడవలసి వస్తున్నది?
4. ఆరోగ్యాన్ని అందించే కూరగాయలు పండించాలంటే ఏం చేయాలి?

(పాఠ్యాంశ అవగాహన ప్రశ్నలను ఉపాధ్యాయుడు విద్యార్థులు అడిగిన ప్రశ్నలతో పాటుగా నల్లబల్లపై రాయలి)

♦ **చర్చ - ముగింపు ! :**

పిల్లలు ఇప్పుడు నల్లబల్లపై రాసిన ప్రశ్నలకు జట్లలో చర్చించండి.

(విద్యార్థులు జట్లలో చర్చించిన తర్వాత ఒక్కొక్క ప్రశ్ననూ పూర్తి తరగతిగదిలో చర్చించి విద్యార్థులు చెప్పిన సమాధానాలలోని కీలకపదాల రూపంలో కాన్సెప్ట్ మ్యాపింగ్ చుట్టూ నల్లబల్లపై రాయాలి. అవసరమైన వాటికి వివరణ ఇస్తూ ఉపాధ్యాయుడు ముగించాలి.)

© SCERT not to be republished

**4. నైపుణ్యాలు అభ్యాసం చేయుట :**

**బొమ్మలు గీయడం - భాగాలు గుర్తించడం**

పిల్లలూ పెరట్లో పెంచగల్గిన కూరగాయల బొమ్మలను గీయండి. వాటి పేర్లను రాయండి.

**VI. ఇంటిపని :**

మీకు తెలిసిన కూరగాయల బొమ్మలు సేకరించి నోటుపుస్తకంలో అతికించండి.